RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 || సంచిక : 45 || గుంటూరు || గురువారం, ఏప్రిల్ 11, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12










## దూకుడు పెంచిన బీజేపీ..

- తగ్గేదేలే అంటున్న ఆ ముగ్గురు..!
- గ్రేటర్ యవనికపై విభిన్న దృశ్యం!
- కమల వికాసం..గులాబీ విలాపం..హస్త లాఘవం ..
- రాజధానిలో రసవత్తరంగా లోక్‌సభ ఎన్నికల సమరం
- ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు

హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు ఎంపీ సీట్లపై కమలం పార్టీ దృష్టి పెట్టింది. ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు చోట్ల బలమైన అభ్యర్థులనే బరిలోకి దింపింది. ముగ్గురు అభ్యర్థులు అప్పుడే విస్తృతంగా తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రచారంలో ముందంజలో ఉంది. ముగ్గురు అభ్యర్థులు ఇప్పటికే ఒకసారి సెగ్మెంట్‌ను చుట్టేశారు. ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడం, పర్యటనలు, సమావేశాలు, మార్నింగ్,

# ఈడీ చేతుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. ఈడీకి ఫిర్యాదు
- ఈ కేసులో పీఎంఎల్‌ఏ చట్టం కింద కేసు నమోదు చేయాలి
- ప్రముఖ వ్యాపారుల ఫోన్‌లు ట్యాప్ చేసి వారిని బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా కోట్లు వసూలు చేశారు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను ఇప్పటివరకు విచారించలేదు
- ఈడీ కేసు నమోదు చేసి విచారిస్తే అసలు నిందితులు బయటికి వస్తారు
- రాజకీయ నాయకులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసిన కేసులో పోలీసులు ఇప్పటికే ముమ్మర దర్యాప్తు



హైదరాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణాన్ని విచారించాలని హైకోర్టు న్యాయవాది సురేష్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని కోరారు. ఈ మేరకు బుధవారం(ఏప్రిల్ 10) ఆయన ఈడీకి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో పీఎంఎల్‌ఏ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ప్రముఖ వ్యాపారుల ఫోన్‌లు ట్యాప్ చేసి వారిని బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా కోట్లు వసూలు చేశారని, ఈ డబ్బును పోలీసు వాహనాల్లో ఎన్నికల కోసం తరలించారని




## రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్!

- ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి
- కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల
- ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి
- అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదు


# కవిత పిటిషన్‌కు రిప్లై అవసరం లేదు



- సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని బీఆర్‌ఎస్ ఖఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టులో సవాల్
- పిటిషన్‌పై విచారణ మొదలుకాగానే సీబీఐ రిప్లై తమకు అందలేదని కోర్టుకు తెలిపారు కవిత తరపు లాయర్.
- తాము కవితను ప్రశ్నించామని, కాబట్టే కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదు
- భవిష్యత్తులో జరిగే విచారణకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి

ఢిల్లీ

లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన తనను సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ ఢిల్లీ రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌కు సంబంధించి సీబీఐ నుంచి తమకు కౌంటర్ రిప్లై అందలేదని కవిత తరపు న్యాయవాది జడ్జి కావేరీ బవేజా దృష్టికి తీసుకెళ్లగా.. ఆ అవసరం లేదంటూ సీబీఐ బదులిచ్చింది. పిటిషన్‌పై విచారణ మొదలుకాగానే సీబీఐ రిప్లై తమకు అందలేదని కోర్టుకు తెలిపారు కవిత తరపు లాయర్. అయితే శనివారమే(ఏప్రిల్ 6వ తేదీన) తాము కవితను ప్రశ్నించామని, కాబట్టే కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. అయితే.. భవిష్యత్తులో జరిగే విచారణకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని జడ్జి కావేరీ ఈ సందర్భంగా సీబీఐని ఆదేశించారు. మరోవైపు సీబీఐ రిప్లై ఇవ్వలేదన్న అంశంపై వాదనలు వినిపిస్తామంటూ కవిత తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో.. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ



## ఘోర ప్రమాదం..

- గాల్లో పల్టీలు కొట్టిన కారు..
- అయిదుగురి మృతి
- విరుధ్ నగర్-మధురై జాతీయ రహదారిపై అతివేగంతో దూసుకొచ్చిన ఎస్‌యూవీ కారు
- నెమ్మదిగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి అదుపుతప్పి ఎడమ వైపున్న డివైడర్‌ను ఢీకొట్టి గాల్లో పల్టీలు

# బీజేపీతోనే పోటీ

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేశం
- భేటీకి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరు
- ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- ఈ నెల 21న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి గెలిపిస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- రంజాన్ తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్న రాజగోపాల్ రెడ్డి
- భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్‌ఎస్ లేనే లేదని వ్యాఖ్య
- తమకు బీజేపీతోనే పోటీ అన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్

జూబ్లీహిల్స్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ నెల 21న నామినేషన్ దాఖలు చేయనున్నారు. అదే రోజున సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉండనుంది. ఆ తర్వాత మే మొదటి వారంలో మరో బహిరంగ సభను నిర్వహిస్తారు. ఈ సభకు ప్రియాంకగాంధీ హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం పని చేసి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని మునుగోడు ఎమ్మెల్యే



## రాముడితో మనకు పంచాయితీ లేదు..

- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- రైతులకు ఇచ్చిన ఒక్క హామీలను కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదు
- రైతులకు రుణమాఫీ దిక్కులేదు
- ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రేవంత్ మాట్లాడటం లేదు
- రేవంత్ రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా

హైదరాబాద్

కొంత మంది నాయకులు వెళ్లినా పార్టీకి నష్టం లేదన్నారు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. ప్రజలు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్షం బాధ్యతను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీలను కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ దిక్కులేదని

# సంపాదకీయం

## ఆటపాటలే పిల్లలకు గెలుపు బాటలు

కోపం, ఆవేశం, బాధ లాంటివి కలిగినా అవన్నీ ప్రక్కనపెట్టి సర్దుకొని ఆటలు ఆడవ లసినదేనని, గెలుపు ఓటములు సహజమని, ఎవరూ నేర్పకుండానే వారికి అలవడుతాయి. ప్రతి ఆటకు వేరువేరు నియమాలు ఉంటా యని, వాటిని తప్పకుండా పాటిస్తేనే ఆటలు ఆడగలమని అప్రయత్నంగానే చిన్నారులు నేర్చుకుంటారు. మార్కెట్‌లో తక్కువ ధరలో దొరికే మెదడుకు మేత ఆటలు, పజిల్స్ తయారు చేయడం, సుడోకు నింపడం, రూబిక్ క్యూబ్ కలపడం, తికమక ఆట వస్తువులు, కలర్ బ్రిక్స్ లాంటివి చిన్నారులకు అందుబా టులో ఉంచి నేర్పించడం వల్ల సమయాన్ని సద్వినియోగ పరుచుకుంటూ ఏకాగ్రతను పెంచుకోగలుగుతారు. వేసవి సెలవులు అంటే చిన్నారులకు ఎంతో ఇష్టం. ఎంత సేపూ మొబైల్ ఫోన్లలో గేమ్స్, టివిలో సినిమాలు కాకుండా చిన్నారులకు ప్రత్యేకంగా ఏమైనా నేర్పించవచ్చని ఆలోచించండి. తల్లిదండ్రులారా మీ పిల్లలకు ప్రత్యేక, వినూత్న ఆలోచనలు కలిగేలా ప్రోత్సహించండి. 'బాల్యపు ఆనందాలను వేసవి సెలవుల్లో ఇంట్లో తల్లిదండ్రులు, పెద్దలు చిన్నారులకు అందించడానికి ప్రయత్నించాలి. ముఖ్యంగా పూర్వప్రాథమిక విద్య నేర్చుకొనే పిల్లల నుండి ప్రాథమిక పాఠశాలకు వెళ్లే వయసున్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం ఎంతైనా అవసరం. కాబట్టి ఈ రెండు నెలలు ప్రణాళిక బద్ధంగా చిన్నారులతో గడుపుచు వారికి ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందించండి. దీనికి మీరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సి అవసరం ఏమి లేదు. మీ ఇంట్లో మీ పిల్లలతో ఆడుతూ%ౌ% పాడుతూ నేర్పించవచ్చు.

మీరేమీ చేయవచ్చు

పిల్లల్లో చదువుతో పాటు సృజనాత్మకత పెంచడానికి వివిధ ప్రక్రియలు పెంపొందించవచ్చు. బొమ్మలు వేయడం నేర్పాలని అనుకుంటే కలర్ పెన్సిల్స్, క్రేయన్స్, కొన్ని వాటర్ కలర్స్ ఉంటే చాలు. నచ్చిన బొమ్మ గీయడం, గీతలతో బొమ్మలు, నమూనాలు, సున్నాలతో బొమ్మలు, రంగులు వేయడం, వస్తువులను చూసి బొమ్మలు గీయడం, మట్టితో బొమ్మలు, అగ్గిపుల్లను అతికిస్తే బొమ్మ, చేతి గాజు ముక్కలతో బొమ్మలు, ఇసుక అంటించి బొమ్మలు వేయడం, పప్పులు, ధాన్యాలు అతికించి బొమ్మలు, పెన్సిల్ చెక్కతో బొమ్మలు ఇలా ఇంట్లో ఉన్న రకరకాల పదార్థాలతో, వ్యర్థాలతో ప్రతి దానికీ అర్థాన్ని కల్పిస్తూ నేర్పించ వచ్చు. ఇలా చేయడం వల్ల చిన్నారుల్లో సృజనాత్మకత పెరుగుతుంది. దీని వల్ల మంచి ఆలోచన విధానం పెరిగి, తమ తోటి పిల్లలతో వారు రూపొందించిన చిత్రానికి కథ, మాటలు అల్లి వారి భాషలో వ్యక్తీకరిస్తారు. మనము ఊహించిన దాని కంటే వినూత్నంగా వారు వాటి గురించి చెప్పగలుగుతారు. ఇవి నేర్పించవచ్చుఇంకా మిగిలిన సమయాల్లో పిల్లలకు భారత, భాగవత, రామాయణ, పంచతంత్ర కథలు చెప్పండి, వారితో తిరిగి చెప్పించండి. ఇలా చేయడం వల్ల వారిలో ధారణశక్తి పెరిగి స్పష్టంగా మాట్లాడడం, తప్పులు లేకుండా, భయం లేకుండా మాట్లాడడం అలవాటు అవుతుంది. సుమతీ శతకం, వేమన శతకం లాంటి శతకాల నుండి నీతి పద్యాలు నేర్పించండి. వారు వినేలా, తిరిగి చెప్పేలా చూస్తే వారు ఉత్సాహంగా నేర్చుకుంటారు. రాగయుక్తంగా పాడడం వల్ల వారు పాటలు పడడం అంటే ఇష్టపడే అవకాశం ఉంది. చిన్నారులు ఒకసారి ఇటు వైపు ఆలోచించడం మొదలు పెడితే ఇక వారికి కాలమే సరిపోదు. మీరు కేవలం పరిశీలకులుగా మాత్రం ఉంటే చాలు. ఇలా చేయడం వల్ల వారిని ఉన్నతులుగా ఎదగడానికి అవకాశం కల్పించిన వారు అవుతారు. అంతేకాక చిన్నారులను అన్ని రంగాల్లో ప్రోత్సహించిన వారు కూడా అవుతారు. ఇవి ఆడించవచ్చుమీ తీరిక వేళల్లో ఇంట్లో కూర్చొని 'మరుగున పడనున్న' గ్రామీణ ఆటలను నేర్పించవచ్చు. పులి మేక, పచ్చీసు, గవ్వలాట, అష్ట చెమ్మ, కచ్చకాయలు, కైలాసం లాంటి ఆటలు ఆడే విధానం ఒకసారి నేర్పిస్తే వారు ఆడుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆట నియమాలు, గెలుపు ఓటములు సమంగా స్వీకరించడం, గెలవడానికి ప్రయత్నించడం నేర్చుకుంటారు. ఆటలాడుతూ పెరిగిన పిల్లలు ఓటమికి అతిగా కుంగిపోవడం గాని, ఒక్క గెలుపుతో ఇక చెయ్యాల్సింది లేదన్నట్టు ఉండడం గాని చెయ్యరు. ఆటలలో ప్రతి చిన్న వ్యక్తిగత విజయం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతు, చదువులలో నెమ్మదిగా ఉండే పిల్లలకు తన నైపుణ్యానికి జట్టులో లభించే గుర్తింపు వల్ల ఆత్మగౌరవం పెరిగి చదవడంలో ఆసక్తి పెంచుకుంటాడు. వీటిని తయారు చేయించవచ్చుఇంట్లో ఉండే చిత్తు పేపర్స్‌తో పాము, తరాజు, పంచపాల, తుపాకీ, జల్లెడ, చొక్కా, కేమెరా, గులాబీ పువ్వు, పూలబుట్టి, రాకెట్, పడవ, కత్తి పడవ, తల, ఇల్లు లాంటి ఎన్నో రకాల బొమ్మలు తయారు చేయడం కూడా నేర్పించవచ్చు. దీనికి మీరు కేవలం అతికించడానికి గమ్, కొన్ని రంగు కాగితాలు, పాత దినపత్రికలు అందుబాటులో ఉంచితే చాలు. మీరు ఊహించని బొమ్మలు కూడా తయారు చేసి మీకు బహుమతిగా ఇస్తారు. పిల్లల్లో సహజంగా ఉన్న తెలివి తేటలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అందుకే మీ పిల్లలకు మీరు మంచి నడవడికతో పాటు సృజనాత్మకత పెంచే అన్ని సహజసిద్ధ ఆటలు, పనులు నేర్పించండి. ఇవి నేర్చుకుంటారుకోపం, ఆవేశం, బాధ లాంటివి కలిగినా అవన్నీ ప్రక్కనపెట్టి సర్దుకొని ఆటలు ఆడవలసినదేనని, గెలుపు ఓటములు సహజమని, ఎవరూ నేర్పకుండానే వారికి అలవడుతాయి. ప్రతి ఆటకు వేరువేరు నియమాలు ఉంటాయని, వాటిని తప్పకుండా పాటిస్తేనే ఆటలు ఆడగలమని అప్రయత్నంగానే చిన్నారులు నేర్చుకుంటారు. మార్కెట్‌లో తక్కువ ధరలో దొరికే మెదడుకు మేత ఆటలు, పజిల్స్ తయారు చేయడం, సుడోకు నింపడం, రూబిక్ క్యూబ్ కలపడం, తికమక ఆట వస్తువులు, కలర్ బ్రిక్స్ లాంటివి చిన్నారులకు అందుబాటులో ఉంచి నేర్పించడం వల్ల సమయాన్ని సద్వినియోగ పరుచుకుంటూ ఏకాగ్రతను పెంచుకోగలుగుతారు. నాటి కాలంలో పిల్లలకు అన్నం తినిపించాలంటే ఇంట్లో నుండి చిన్నారులని వాకిట్లోకి లేదా ఆరుబయటకు తీసుకు వెళ్లి చందమామను చూపించడమో లేదా పాట పాడుతూ ప్రకృతి దృశ్యాలు చూపిస్తూ గోరుముద్దలు తిని పించేవారు. కానీ నేటి కాలంలో అలా జరగడం లేదు. ఆకాశాన్ని, ప్రకృతిని చూపించే తీరికా లేదు. పాట పాడుతూ తినిపించేటంత ఓపిక లేదు. అందుకు వారు ఎంచుకున్న మార్గం 'పిల్లల చేతిలో సెల్ ఫోన్ పెట్టడం పిల్లవాడి నోట్లో ముద్ద పెట్టడం' అనే టెక్నిక్‌ను వాడుకున్నారు. తల్లిదండ్రులకూ కావలసింది పిల్లవాడు తినడం మాత్రమే. పిల్లవాడికి కావలసినది మొబైల్ ఫోన్ మాత్రమే. అసలు పిల్లవాడు ఏమి చేస్తున్నాడో, ఏమి తింటున్నాడో, ఎంత తింటున్నాడో ఎవరికీ తెలియదు. ఈ పద్ధతికి అలవాటైన పిల్లలు సెల్ ఫోన్ చేతిలో పెట్టి బొమ్మలు చూపితే గానీ అన్నం తినము అనే స్థాయికి చేరుకున్నారంటే వారిని ఏ స్థాయికి తీసుకు వచ్చామో తల్లిదండ్రులు గమనించాలి. అందుకే చిన్నారులతో ఎక్కువ సమయం గడుపుచు, కొత్త కొత్త విషయాలు నేర్పిస్తూ, సృజనాత్మకత పెరిగేలా వివిధ ప్రక్రియలు నేర్పిస్తూ ఈ వేసవి సెలవులు ఉపయోగించుకొని ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం మీ చేతిలోనే ఉందని గుర్తిస్తారని, నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులని, అలాంటి ఉత్తమ పౌరులుగా మీ చిన్నారులను తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాను.

# ఈద్-ఉల్-ఫితర్

ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన మాసం రంజాన్. రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం.. మళ్లీ నెలవంక రాకతోనే ముగుస్తుంది. రంజాన్ ముగింపులో భాగంగా 'ఈద్ ఉల్ ఫితర్' పండుగను నిర్వహిస్తారు. రంజాన్ నెలలో 29 లేదా 30వ రోజు ఆకాశంలో చంద్ర దర్శనం చేసుకుంటారు. మరుసటి రోజు ఈద్ జరుపు కుంటారు. నిజానికి ఈ రోజు 10 నెల షవ్వాల్ కు మొదటి రోజు. షవ్వాల్ నెలలో మొదటి రోజైన ఈద్-ఉల్-ఫితర్ నాడు ముస్లింలు ఉపవాసం చేయకూడ దనేది ఆచారం. ఇస్లామీయ దేశాలలో, ముస్లింల సముదాయాలలో అవలంబింప బడుతున్న కేలండర్ చంద్ర మాసాలపై ఆధారంగా గలది. దీన్ని 'తఖ్వీమ్-హిజ్రి-ఖమరి' అని కూడా అంటారు. ఈ కేలండర్ లో 12 చంద్ర మాసాలు, దాదాపు 354 దినాలు గలవు. హిజ్రీ శకానికి మూలం ముహమ్మద్ ప్రవక్త సంబంధిత హిజ్రా, హిజ్రాహ్ లేదా హిజ్రత్. మహమ్మదు ప్రవక్త , ఆయన అనుయాయులు మక్కా నుండి మదీనా కు క్రీ.శ. 622 లో వలస వెళ్ళారు. ఈ వలస వెళ్ళడాన్నే హిజ్రత్ అని అంటారు. క్రీ. శ. 622. సెప్టెంబరు లో మహమ్మదు ప్రవక్త తమ అనుయాయులతో కలసి హిజ్రత్ (వలస) 'యస్రిబ్' నగరాన్ని చేరు కొన్నట్లు చెపుతారు. యస్రిబ్ నగరానికి మదీనా లేదా "మదీనతున్ - నబీ" లేదా నబీ (ప్రవక్త) యొక్క నగరంగా పేరు స్థిర పడింది. అలా ముస్లింల శకం హిజ్రీ ప్రారంభ మయినట్లు, ఉమర్ కాలంలో 638లో ఇస్లామీయ కేలండర్ ప్రారంభమయినట్లు చెపుతారు. మహమ్మదు ప్రవక్త వలస . క్రీ. శ.622 సెప్టెంబరు 9 నాడుమక్కానగరం లోని తమ ఇంటిని వదిలి, మక్కాకు దగ్గరలోని తూర్ గుహలో మూడు రోజులు గడిపి, 622న సెప్టెంబరు 23నమక్కా పొలిమేరలు దాటి, యస్రిబ్ ప్రాంతానికి పయనమైనారు. సెప్టెంబరు 20న మదీనా దగ్గరలోని "ఖుబా" ప్రాంతానికి చేరుకున్నారు ....24 సెప్టెంబరు 34న ఖుబా నుండి మదీనా ప్రయాణం సాగించి, శుక్రవారపు ప్రార్థనలు జరిపారు. 622 అక్టోబరు 4న మదీనా మొదటి దర్శనం జరిగినట్లు తెలుస్తోంది. హిజ్రీ ప్రారంభం




మొహర్రం నెలలో కాకుండా, ఇస్లామీయ కేలండరు లోని మూడవనెల అయిన రబీఉల్ అవ్వల్ నెలలో హిజ్రత్ జరిగింది. అంటే హిజ్రీ శకం, హి.శ. 1 లోని మూడవ నెల అయిన రబీఉల్ అవ్వల్ 22 వ తేదీన ప్రారంభం అవుతుంది. ఇస్లాం క్యాలెండర్‌లోని హిజ్రీ నెల స్థానిక చంద్రోదయంపై ఆధారపడి వుండడంతో మతపెద్దలు నెలవంక కనిపించగానే ఈద్ ఉల్ ఫితర్ ప్రకటిస్తారు. ఈద్ అసలు పేరు ఈద్-ఉల్-ఫితర్. ఫితర్ లేదా ఫిత్రా పదానికి అర్థం... మానవునిలో గల ప్రాకృతిక ధర్మం ప్రాతిపదికగా తనతో పాటు ఇతరులకూ సంతోషాన్నివ్వడం. ఈ ధర్మం ప్రకారం భాగ్యము లేని పేద వారికి, ధన రూపేణా భాగ్యము కల్పించడం. ఈ ఫిత్రా రంజాన్ పండుగ సందర్భంగా, పేదలకు, అభాగ్యులకు ఇచ్చే దానం. ప్రతి ముస్లిం ఇవ్వవలసిన కనీస దానం. ఈ దానం, రంజాన్ పండుగకు మూడు రోజుల ముందు నుండి ఇవ్వవచ్చును. అలా ఇచ్చినపుడు, పేదలూ సంతోషంగా పండుగ చేసుకునే వాతావరణం ఏర్పడుతుంది. దేవుడి పట్ల కృతజ్ఞతగా ... పేదలకు దానం చేసే ఈవిధానంలో గోధుమలు గానీ , ఆహార ధాన్యాలను గానీ, ధనాన్ని గానీ పంచిపెడతారు. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేస్తారు. చంద్ర దర్శనానంతరం చిన్నవారు, పెద్దలకు నమస్కరిస్తారు, శుభాశీస్సులు పొందుతారు. పండుగ రోజున సాధారణంగా ఈద్ ముబారక్, ఈద్ సద్ అని శుభాకాంక్షలు ఒకరికొకరు చెప్పుకుంటారు. ఈద్ నాడు స్నానానంతరం నూతన వస్త్రాలను ధరిస్తారు. పురుషులు మసీదుకు, ఈద్గాహకు వెళ్ళి, చిన్న పెద్ద, ధనిక పేద, తరతమ భేదాలు లేక వరుసలో నిలబడి నమాజు పఠిస్తారు.

ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపు కుంటారు. ఇళ్ళలో పాయసం తదితర పిండి వంటలు భుజిస్తారు. స్నేహితులకు, బంధువులకు కట్న కానుకలను సమర్పించు కుంటారు. పేదలకు దానాలు చేసారు. రంజాన్ నెలలో చేసే దానాలను 'జకాత్' అంటారు.

రంజాన్ మాసం భక్తి శ్రద్ధలకు, పవిత్రతకు, నియమాలకు ప్రతీక. ఏకాగ్రతతో ఆత్మసాక్షాత్కారార్థమై, పాపములు తొలుగుటకు, లౌకిక విషయాలను పక్కనపెట్టి, పారమార్థిక విషయాలపై దృష్టి సాధించేందుకు కఠోర నియమాలను పాటించాల్సి ఉంటుంది. రంజాన్ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్ష తో పాటు, నియమిత వేళలో భుజిస్తూ దీక్షను స్వీకరించేవారు దైవ భక్తి, ఆత్మ సంయమనంతో పాటు, ఆరోగ్య వంతులుగా ఉండగలరనేది నిర్వివాదాంశం. పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దానాలు, ధర్మాలు చేపడుతూ, నెల రోజులు దీక్షా దక్షులు అయిన ముస్లిం సోదరులు పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపు కునేందుకు ఉద్యుక్తులు అవుతున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# ప్రజాస్వామ్య పాలకులపై ప్రజల నమ్మకం సడలుతోందా !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా 24 ప్రముఖ దేశాల్లో నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం సగటున 59 శాతం ప్రజలు బహు-పార్టీ ప్రజాస్వామ్య దేశ పాలకుల పాలనపై అసంతృప్తితో ఉన్నారని, 74 శాతం జనులు ఎన్నికైన నాయకులు పౌరుల ఆలోచనలు/అభిప్రాయాలను బుట్టదాఖలా చేస్తున్నారని, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా తమ అవసరాలను పట్టించుకోవడంలో విఫలం అయ్యాయని 42 శాతం ప్రజలు తేల్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై అసంతృప్తి అధికంగా ఉండడమే కాకుండా పలు దేశాల్లో క్రమంగా పెరగడం జరిగిందని ఇటీవల విడుదలైన "ప్యూ రీసెర్చ్ సెంటర్" అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రజల కనీస అవసరాలైన ఆర్థిక వెసులుబాటు, ఉద్యోగ ఉపాధులు, కనీస వేతనాలు, ద్రవ్యోల్బణ అదుపు, సామాజిక భద్రత, మౌలిక వసతుల కల్పన, ప్రజారోగ్యం, పేదరికం, అవిద్య లాంటి సమస్యలకు సమాధానాలు వెతకడంలో ప్రజాస్వామ్య పాలకులు ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని తేలింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన నాయకులు నిష్పాక్షిక పాలనను అందించడానికి ఆరోగ్యకర ప్రజాస్వామ్య పాలనకు మరి కొన్ని వ్యవస్థీకృత మార్పులు తీసుకురావాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నిరంకుశ లేదా అధికారవాద పాలకులు కావాలి:

అర్హత కలిగిన మహిళలు/పేద వర్గాల ప్రజలు ఎన్నికైనట్లైతే పాలన మెరుగ్గా ఉంటుందని, మత విశ్వాసాలు మెండుగా ఉన్న పాలకుల పట్ల అధిక ప్రజలు సదాభిప్రాయంతో లేరని కూడా తేలడం విశేషం. బలమైన నాయకత్వం ఉంటేనే మేలు ఎక్కువగా జరుగుతుందని కూడా ప్రజలు నమ్మడం గమనించారు. ప్రజాస్వామ్య పాలకుల కన్న నిరంకుశ లేదా అధికారవాద పాలకులు కావాలని ఇండియాలో 85 శాతం, ఇండోనేషియాలో 77 శాతం, దక్షిణ ఆఫ్రికాలో 66 శాతం, బ్రెడజిల్‌లో 57 శాతం అభిప్రాయపడగా యూకెలో 37 శాతం, యూఎస్‌లో 32 శాతం మంది నమ్మడం విచిత్రంగా ఉన్నది. ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆర్థిక పథకాల రచనపై నమ్మకం సడలడం, సగటు తలసరి ఆదాయాలు పెరిగినప్పటికీ ధనికులు త్వరగా అత్యధిక సంపన్నులుగా ఎదుగుతున్నారని, పేదలు పేదరికంతోనే సంసార సాగరాల్లో కష్టంగా ఈదుతూ అసమానతలను పెంచడం జరుగుతున్నట్లు గమనించారు. పాలకుల ప్రయోజనాల కోసం పర్యావరణ విచ్ఛిన్న పథకాలు, సంపన్న కార్పొరేట్లకు పన్నుల్లో అధిక రాయితీలు, కార్మికుల వేతనాల్లో స్వల్ప వృద్ధి లాంటి ఆలోచనలే రాజ్యమేలుతున్నాయని తెలుస్తున్నది.

ప్రజాస్వామ్యం వద్దు, పెట్టుబడిదారీ వ్యవస్థలే ముద్దు:

పెరుగుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జనాభా విస్ఫోటనం వల్ల మానవీయ విలువలు పలుచబడుతున్నాయని స్పష్టం అవుతున్నాయి. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ విడదీయరాని సంబంధాన్ని పెనవేసుకుంటున్నాయి. ఆధునిక రాజకీయ నాయకులు, సంపన్నులు ఆస్తులను అపరిమితంగా పెంచుకోవడానికి ప్రజాస్వామ్య చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నారు. గుండె నిపుణులు మార్పిడితో ప్రాణం పోస్తున్నారు. మెదడు నిపుణులు పని తీరును మెరుగుపర్చుతున్నారు. కాని మానవీయ విలువలను, బడుగుల ఆకలి కేకలను, పర్యావరణ అనారోగ్యాలను మెరుగు పరిచే నాథుడే కరువైనాడు. ఆధునిక జీవనశైలి భ్రాంతిలో శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా వాడడంతో పర్యావరణ విధ్వంసం, వాతావరణ ప్రతికూల మార్పులు అనుభవంలోకి వస్తున్నాయి. నీటి నిల్వల పట్ల నిర్లక్ష్యంతో నేడు గుక్కెడు నీటికి నానాతిప్పలు పడాల్సిన అగత్యం ఏర్పడింది. ఆధునిక భారతం తాగు నీటికి సహితం తహతహలాల్సిన దుస్థితి రావడం ఖండనీయం.

పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో అథమ స్థానంలో భారతం:

ప్రపంచ జనాభాలో భారతం 17.5 శాతం ఉన్నది. ప్రపంచ నేల విస్తీర్ణంలో భారత్ 2.4 శాతం మాత్రమే ఉన్నది. పాలకుల పుణ్యమా అని 2014 వివరాల ప్రకారం 178 దేశాల పర్యావరణ నిర్వహణ సూచీలో భారత్‌కు 155వ స్థానం దక్కగా, 2022లో 180 దేశాల జాబితాలో భారత్ చివరన 180వ స్థానానికి దిగజారడం పాలకుల పాలనకే కాకుండా ప్రజలకు ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. మన పాలకుల అప్రాధాన్య పథకాలతో వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటూ ఆర్థికాభివృద్ధికి అడ్డుకట్ట వేస్తూ అసమానతల అగాధాలను పెంచుతూ తమ ఉనికినే ప్రమాదంలోకి నెట్టుతున్నారని జనం అభిప్రాయపడుతున్నారు. నేటి రాజకీయ నాయకులు కొన్ని సందర్భాల్లో అన్ని విషయాలు తెలిసి 'నక్కల' వలె మరి కొన్ని సందర్భాల్లో ఒకే విషయంలో పూర్తి అవగాహన కలిగిన 'ముళ్ల పందుల' వలె పాలన నిర్ణయాలు తీసుకోవాలి. దురదృష్టవశాత్తుగా పాలకులు ఏ పథకాలు చేపట్టినా దాని వెనుక ఓటర్ల ఆకర్షణ, స్వార్థపూరిత ఆలోచనలు దాగి ఉంటున్నాయి.

బడా కార్పొరేట్లు లాభాలను, పేదలు కుటుంబ శ్రేయస్సు వెంట:

బడా వ్యాపారవేత్తలు లాభాల లెక్కల్లో సాధారణ కుటుంబాలు సభ్యులందరి శ్రేయస్సును కోరుకుంటున్నారు. మహిళలు సంపాదించినా ఆర్థిక స్వేచ్ఛకు ఆమడ దూరంలో నిలుస్తున్నారు. కుటుంబ యోగక్షేమాలకు మహిళలే పునాదులుగా నిలుస్తున్నారు. పురుషుల కన్న స్త్రీలు ఎక్కువ కష్టపడుతున్నప్పటికీ ప్రాధాన్యంలో పాతాళాన నిలుస్తున్నారు. ప్రపంచ మానవాళి అధిక సంరక్షణ, తక్కువ పోటీని కలిగి ఉండే విధంగా పాలకుల పాలన కొనసాగాలి. పురుషులను చూసి మహిళలు నేర్చుకోవడానికి బదులు మహిళల ఓపిక, ఆర్థిక క్రమశిక్షణ, కుటుంబ శ్రేయో చర్యల విషయాలను చూసి పురుష పుంగవులు నేర్చుకొని సమానత్వ సుస్థిర సమాజ నిర్మాణానికి దోహదపడే రీతిలో పాలకులు అడుగులు వేయాలని కోరుకుందాం.

# ఋతువులు పూర్వాపరాలు

వివిధ కాలాలలో వాతావరణంలో ఏర్పడే మార్పులను బట్టి భారతా వనిలో సంవత్సరమును ఆరు ఋతువులుగా విభజించారు. రెండేసి నెలల చొప్పున వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం అని సంవత్సరకాలాన్ని ఆరు ఋతువులుగా విభజించారు.

నిజానికి వేద వ్మాయంలో ప్రాచీనమైన ఋగ్వేదంలో ఆరు ఋతువుల ప్రస్తావన లేదు. ఋగ్వేదంలోని పదవ మండలం లోని పురుష సూక్తంలో ఋతువుల పేర్లు కనిపించే ఈ శ్లోకం చూడండి: "యత్ పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత, వసంతో అస్యాసీద్ ఆజ్యం గ్రీష్మ ఇధ్మః శరద్ హవి" (ఋగ్వేదం10.90.6). పురుషుడే హవిస్సుగా దేవతలు చేసే సమస్త సృష్టి అనే యజ్ఞంలో వసంతం ఆజ్యం అయితే, గ్రీష్మం ఇంధనం, శరత్తు హవి. వసంతం, గ్రీష్మం, శరత్తు ఈ మూడు ఋతువుల పేర్లు తప్ప ఋగ్వేదంలో ఇతర ఋతువుల ప్రస్తావన కనిపించదు. కృష్ణ యజుర్వేదంలో కనిపించే ఈ కింది శ్లోకంలో పంచభూతాలవలే సంవత్సరంలో ఋతువులు కూడా అయిదు అన్న వివరణ కనిపిస్తుంది. "పంచ వా ఋతవః సంవత్సరస్ ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠంతి" (యజుర్వేద 7.3.8). కృష్ణ యజుర్వేదానికే సంబంధించిన తైత్తిరీయ బ్రాహ్మణంలో అయిదు ఋతువుల వివరాలతో సంవత్సరాన్ని పక్షితో పోల్చుతూ చేసిన ఈ అందమైన వర్ణన ఉంది:"తస్య తే వసంతః శిరఃబీ గ్రీష్మో దక్షిణః పక్షః ? వర్షాః పుచ్ఛంబీ శరద్ ఉత్తరః పక్షఃబీ హేమంతో మధ్యం"? (తై. బ్రా. 3.10.4.1). సంవత్సర మనే పక్షికి వసంతం శిరస్సు అయితే, గ్రీష్మం కుడి రెక్కబీ వర్షం తోకబీ శరత్తు ఎడమ రెక్కబీ హేమంతం మధ్యభాగం. అంటే, ఋగ్వేదలోని మూడు ఋతువులకు వర్ష ఋతువు, హేమంత ఋతువు ఈ కాలానికి జత చేయ బడ్డాయి. ఆరు ఋతువుల ప్రస్తావన మనకు తెలిసినంత వరకూ తైత్తిరీయ సంహితంలో (తైత్తిరీయ సంహితం, తైత్తిరీయ బ్రాహ్మణం తరువాతి కాలంలో వెలువడింది) మొదటి సారి కనిపిస్తుంది. "మధుశ్చ మాధవశ్చ వాసంతికా వృతూ శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మా వృతూ నభశ్చ నభస్యశ్చ వార్షికా వృతూ ఇషశ్చోర్జశ్చ శారదా వృతూ సహశ్చ సహస్యశ్చ హైమంతికా వృతూ తపశ్చ తపస్యశ్చ శైశిరా వృతూ" (తైత్తిరీయ సంహత 4-4-11). మధు మాధవ మాసాలు వసంత ఋతువు. శుక్రము శుచి మాసాలు గ్రీష్మర్తువు. నభము, నభస్యము, వర్షర్తువు, ఇషము, ఊర్జము శరదృతువు. సహము, సహస్యము హైమంతిక ఋతువు. తపము, తపస్యము శైశిర ఋతువు. మనం ఇప్పుడు చెప్పుకొనే చైత్రం, వైశాఖం అన్న 12 మాసాల పేర్లు అప్పటికింకా ప్రాచుర్యంలోకి రాలేదు. వాటికి మారుగా, మధు, మాధవ, శుక్ర, శుచి, ఇషము, ఊర్జ, సహ, సహస్య, తప, తపస్య అన్న పేర్లు ఇక్కడ కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాడే చైత్రం, వైశాఖం అన్న పేర్లు నక్షత్రాలకు సంబంధించినవి. నక్షత్రాల ఆధారంగా చంద్రుని గమనాన్ని పరిశీలిస్తే చంద్రుడు ఒక నక్షత్ర కూటమి నుండి బయలు దేరి మళ్ళీ అదే నక్షత్ర కూటమిని చేరుకోవ డానికి దాదాపు 27రోజులు పడుతుందని తెలుస్తుంది. దీన్ని నాక్షత్రిక మాసం అంటారు. ఈ 27 రోజుల్లో చంద్రుడు దాటే ఒక్కొక్క నక్షత్ర కూటమికి ఒక్కో పేరు చొప్పున అశ్వని, భరణి మొదలైన 27 నక్షత్రాల పేర్లు ఏర్పాటు చేసారు. ఆపైన, ప్రతి మాసంలో నిండు పున్నమ నాడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రపు వృద్ధి రూపమే ఆ మాసానికి పేరుగా ఇవ్వడం మొదలు పెట్టారు. ఆ రకంగా చిత్త నక్షత్రంలో పౌర్ణమి వస్తే ఆ మాసం చైత్ర మాసంగా, అలాగే, విశాఖ నక్షత్రంలో పౌర్ణమి వస్తే వైశాఖంగా పిలువ బడింది. ఇదే విధంగా సూర్యునికి సంబంధించిన సంవత్సర కాలాన్ని 27 భాగాలుగా విభజన చేసి వాటిని కార్తెలు అని అన్నారు. ఒక్కో నక్షత్ర కూటమిలో సూర్యుడు దాదాపు 2 వారాల పాటు ఉంటాడు కాబట్టి ఒక్కో కార్తె సుమారుగా 13 రోజులు ఉంటుంది. అశ్వని కార్తె మొదలు రేవతీ కార్తె వరకూ సాగే ఈ కార్తెల విభజన వ్యవసాయ దారులకు చాలా ఉపయోగకరం. భారత దేశంలో ఆచరణలో ఉన్నవి ఆరు ఋతువులు.

వసంత ఋతువు: చైత్రం, వైశాఖంసుమారు 20-30 డిగ్రీల ఉష్ణోగ్రతబీ చెట్లు చిగురించి పూవులు పూ స్తాయి. వివాహాల కాలం ,ఉగాది, శ్రీరామ నవమి, వైశాఖి, హనుమజ్జయంతిబీ గ్రీష్మ ఋతువు: జ్యేష్టం, ఆషాఢం బాగా వేడిగా ఉండి 40 డిగ్రీల ఉష్ణోగ్రత, ఎండలు మెండుగా ఉంటాయి. వట పూర్ణిమ, రథాయాత్ర, గురు పూర్ణిమబీ వర్ష ఋతువు: శ్రావణం, భాద్రపదం చాలా వేడిగా ఉండి అత్యధిక తేమ కలిగి భారీ వర్షాలు కురుస్తాయి. రక్షా బంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి,వినాయక చవితి, ???. శరదృతువు: ఆశ్వయుజం, కార్తీకం. తక్కువ ఉష్ణోగ్రత, దసరా నవరాత్రి, విజయ దశమి, దీపావళి, శరద్ పూర్ణిమ బిహు, కార్తీక పౌర్ణమిబీ హేమంత ఋతువు: మార్గశిరం, పుష్యం. చాలా తక్కువ

ఉష్ణోగ్రతలు (20-25) మంచు కురిసి, చల్లగా నుండు కాలము.

పంటలు కోతల కాలం. భోగి, సంక్రాంతి, కనుమబీ శిశిర ఋతువు: మాఘం, ఫాల్గుణం, బాగా చల్లని ఉష్ణోగ్రతలు, 10

డిగ్రీల కంటె తక్కువ, ఆకురాల్చు కాలం, ఉగాది, వసంత పంచమి, రథసప్తమి/



మకరసంక్రాంతి, శివరాత్రి, హొలీ...

భారతీయ పురాణాలలో, శరదృతువు సరస్వతి దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించ బడుతుంది, దీనిని "శరదృతువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. అలంకార శాస్త్రం నిర్దేశించిన అష్టాదశ వర్ణనల్లో ఋతు వర్ణన ప్రధానమైనది కాబట్టి మన తెలుగు కావ్యాలలో కూడా సాంప్రదాయికంగా ఈ ఆరు ఋతువుల వర్ణనే కనిపిస్తుంది.

# సాంస్కృతిక విప్లవ సృష్టికర్త కానూరి

కానూరి వెంకటేశ్వరరావు బుర్రకథకి విస్తృత ప్రాచుర్యాన్ని తీసుకువచ్చి సాంస్కృతిక రంగంలో సరికొత్త చరిత్రని సృష్టించారు. ఉద్యమ లక్షసాధన కోసం ఆయన 'బుర్రకథ'ని విరివిగా ఉపయోగించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్‌సింగ్ చరిత్రలను ఆయన బుర్రకథలుగా మలిచారు. అలాగే జార్జిరెడ్డి, విప్లవ సింహం రామనర్సయ్య, కాచనపల్లి అమరవీరుల రక్తగానం, నెల్లిమర్ల కార్మికుల పోరాట బుర్రకథలు ఆయన రాశారు. అలాగే యక్షగానాలు, ఒగ్గు కథలు, హరికథ, చిందు భాగవతం, పిట్టలదొర మొదలైన ఎన్నో రకాల కళారూపాలను ప్రజలను చైతన్యపరచడానికి ఆయన ప్రదర్శించారు. తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో ఎన్నటికీ చెరగని తనదైన ముద్ర వేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు. 1916లో కృష్ణా గుడివాడ తాలూకా కోడూరు గ్రామంలో పేద రైతు కుటుంబంలో మాణిక్యమ్మ, సిద్దయ్య దంపతులకు జన్మించారు. ఆయన చిన్ననాటి నుండి జానపద కళారూపాలపై ముఖ్యంగా భజనలు, బుర్రకథ, పాట, పౌరాణిక నాటకాలు, పద్యాలు మొదలైన వాటి పట్ల ప్రత్యేక ఆసక్తిని పెంచుకొని సాంస్కృతిక కళాకారునిగా ఎదిగారు. బుర్రకథలు, పాటలు, గేయ రూపకాలు, నాటకాలు, నాటికలు రాయడం, పాడడంలో ఆయనకు మరెవరూ సాటిరారు అని చెప్పవచ్చు. 1943లో కోడూరులో పున్నయ్య దళం ప్రదర్శించిన కష్టజీవి అనే బుర్రకథ ప్రభావంతో ఆయన ప్రజానాట్యమండలి సాంస్కృతిక సంస్థ నిర్వహించే ప్రదర్శనల పట్ల ఆకర్షితులయ్యారు. 1944లో విజయవాడలో నిర్వహించిన ప్రజానాట్యమండలి బుర్రకథ శిక్షణా శిబిరం ద్వారా ఆయన బుర్రకథ కళాకారునిగా రంగప్రవేశం చేసి వాటి ద్వారా అనేక ఉద్యమాలకు ఊపిరిపోశారు. కానూరి వెంకటేశ్వరరావు 1945లో ప్రజానాట్యమండలిలో చేరి 1950 వరకు క్రియాశీలకంగా పని చేశారు. 1946లో తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా ఆయన అనేక కళాప్రదర్శనలు నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ పై తీవ్ర నిర్బంధం ఉన్న కాలంలో ఆయన అజ్ఞాత జీవితాన్ని అనుభవించారు. కానూరి వెంకటేశ్వరరావు 1956 లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకా ఘనపురం గ్రామానికి వలసవెళ్లి వ్యవసాయ జీవితాన్ని ప్రారంభించారు. 19601970 కాలంలో ఆయన 'ప్రగతి బాగోతం' అనే నాటకాన్ని రాసి పల్లెల్లో విస్తృతంగా ప్రదర్శించారు. 1968 నుంచి ఆయన క్రమంగా విప్లవపథం వైపు పయనించారు. 1970 జులై 4న హైదరాబాద్‌లో విరసం స్థాపితం కాగానే కానూరి వెంకటేశ్వరరావు అందులో చేరి సాంస్కృతిక సేనానిగా పని చేశారు. బుర్రకథలు, నాటికలు, నాటకాలు మొదలై కళారూపాలను ఆయన విప్లవ రచయితల సంఘం సభ్యులకు నేర్పారు. 1974లో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సహకారంతో కానూరి వెంకటేశ్వరరావు 'అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య' ను నెలకొల్పారు. బుర్రకథలో హాస్యం చెప్పడంలో ఆయన సమయస్ఫూర్తి అనన్యసామాన్యం. వ్యంగ్యాన్ని మేళవించి వర్తమాన రాజకీయాలపై కానూరి వెంకటేశ్వరరావు రాసిన పాటలు ఎంతో ఖ్యాతి గడించాయి.

## జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఇంద్రకంటి శేఖర్



పెద్దకొత్తపల్లి ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): నన్ను నమ్మి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర పార్టీకి, బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు గారికి మరియు బిజెపి నాయకులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ, నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను ఎల్లవేళలా నిర్వర్తిస్తానని పార్టీ కోసం నిరంతరం కంకణ బద్ధుడనై పనిచేస్తానని మనస్ఫూర్తిగా తెలుపుతున్నాను.

## రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.**
**సొసైటీ సీఈవో ఆంజనేయులు.**







ఖానాపురం ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నల వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధరతో రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడమే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని సొసైటీ సీఈవో ఎల్లబోయిన ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ సిఈవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా సహకార అధికారుల ఆదేశానుసారం మండలంలోని 9 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సీఈవో తెలుపుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాకు 2203 రూపాయలు కామన్ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాకు 2183 రూపాయలతో ప్రభుత్వం సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు 9 ఖానాపురం, బుధరావుపేట, అశోక్ నగర్, ధర్మారావుపేట, మంగళవారిపేట, కొత్తూరు, మనుబోతులగడ్డ, బండమీది మామిడితండా, అయినపల్లిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయశాఖ అధికారులు సిబ్బందితో కలిసి కేంద్రాలను ప్రారంభించినట్లు సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సంధ్య, నాగరాణి, రాజకుమార్, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్లు మెరుగు రాజు, మోకాళ్ళ వెంకటేశ్వర్లు, ఖద్గురి వినయ్, సిబ్బంది అశోక్, కొమురయ్య, భీమయ్య, సర్వర్, ఐలోని రైతులు అమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



లింగాల ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 120 రోజులుగా వస్తున్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీల హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉందని ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ బుధవారం ప్రెస్ నోట్లో తెలిపారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని గొప్పలు చెప్పిన ముఖ్య మంత్రి చివరకు ఆ పథకాలను అమలు పరచకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేయకుంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ప్రజాపాలన్ని కొనసాగిస్తున్నామని చెప్పుతున్న ముఖ్యమంత్రులు ఆచరణలో పెట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ విజయ్ కుమార్ , జోనా**



వర్ధన్నపేట ఏప్రిల్ 10: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జోనా ,మండల తాహసిల్దార్ విజయ్ సాగర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కమిషనర్ ఈ జోనా,తో కలిసి తహసిల్దార్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు ఇసుక, మట్టి, తాలు లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకొని వచ్చి నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా సహకార సంఘం ఆదేశానుసారం మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ సి ఓ వెంకన్న, వ్యవసాయ అసిస్టెంట్ అధికారి మౌనిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల జోరు.... ఎలక్షన్ కోడ్ బేఖాతర్...

**ఎన్నికల కోడ్ అమరలో ఉండగా ఆగని మద్యం అక్రమ రవాణా**
**ఎవరి పనులు వారు చేసుకోవాలంటూ వైన్ షాప్ యజమానుల నిర్లక్ష్య వైఖరి**
**బెల్ట్ షాపుల్లో అధిక ధరకు అక్రమ మద్యం విక్రయాలు**
**పట్టించుకోని ఎలక్షన్ అధికారులు, చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**



పాలేరు ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో తిరుమలాయపాలెం మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న బెల్ట్ షాపులకు అమ్మకూడదనే విషయం తెలిసిన అధికారుల కళ్ళకు గంతలు కట్టి విచ్చలవిడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. ఇదేమిటి అని కొందరు ప్రశ్నించగా ఎలక్షన్ కోడ్ లో నిబంధనలో మాకు వర్తించవు అన్నట్లుగా ఎన్నికల నియమావళిని ఉ ల్లంఘిస్తూ జోరుగా అక్రమ మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఎవరైనా ఇదేమిటి అని ప్రశ్నించగా అన్నీ మాకు తెలుసు.. మా ఇష్టం మా వ్యాపారం మేము చేసుకుంటాం మీ పని మీరు. చేసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. తిరుమలాయపాలెం ఐదు వైన్ షాపులకు గాను మూడు వైన్ షాపుల్లో మాత్రమే మద్యం అమ్మకాలు జరుపుతూ మిగిలిన రెండు వైన్ షాపులో నుంచి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. ఇక మండలంలో 6 బెల్ట్ షాపులకు పైగా ఉన్నాయి. వాటిలో ఏ ఒక్కటి కూడా ఎలక్షన్ నియమావళికి విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఇందులో వింతైన విషయం ఏమిటంటే వైన్ షాప్ వాళ్లే ఈ బెల్ట్ షాపుల్ని ప్రోత్సహిస్తున్నారు. గ్రామాల్లోని మహిళలు కనీసం ఎలక్షన్ కోడ్ ఉన్న మూడు నెలలైనా ప్రశాంతంగా నిద్ర పోదాము అనుకున్నా కానీ మామూలుగా కంటే ఈ ఎలక్షన్ కోడ్ లోనే ఎక్కువ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని అది కూడా పచ్చి మందు అమ్ముతున్నారని ఈ నకిలీ మందు మద్యం వల్ల ఇంకా మత్తుకులోనై వీధుల వెంబడి గొడవలకు దిగుతున్నారని గ్రామాల్లోని మహిళలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులపై సరైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా మద్యం వ్యాపారం బెల్టు షాపుల ద్వారా ఇష్టారాజ్యంగా కొనసాగుతుంది. కిరాణా షాపుల్లోని నిత్యవసర సరుకులు మాదిరిగా అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఒక్కో గ్రామంలో ఆరు నుంచి 8 వరకు మద్యం బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులకు తెలిసిన ఏమీ పట్టనట్టు మీనమేషాలు లెక్క పెడుతున్నారు. నామమాత్రంగా అప్పుడప్పుడు దాడులు నిర్వహించి చేతులు దులుపుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మద్యం షాపుల్లో ఎమ్మార్పీ రేట్ పై 20 రూపాయలు ఎక్కువ ధరతో అమ్ముతుండడంతో ఇక బెల్ట్ షాపుల్లో 50 రూపాయల నుంచి 80 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని దీనితో తప్పని పరిస్థితుల్లో ధర ఎంతైనా కొనుగోలు చేసి సేవించాల్సిన దుస్థితి దాపురించిందని, అసలే పెరిగిన రేట్లతో మద్యం ప్రియులు ఆందోళన చెందుతుంటే బెల్ట్ షాపుల్లో రేట్లు పెంచడంతో తప్పని పరిస్థితుల్లో మద్యాన్ని అధిక ధరలు వెచ్చించి కొనాల్సి రావటంతో మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న ఈ రోజుల్లో జోరుగా మద్యం విక్రయించటం నేరమని తెలిసిన బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వైన్ షాపులను రద్దుచేసి సరైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఖమ్మం కెథోలిక్ పీఠాధిపతి అభిషేకము మరియు పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవం



ఖమ్మం ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): విశ్వ కథోలిక్ శ్రీ సభ పాలకులు మహా పూజ్య ఫ్రాన్సిస్ పోపు కడప పీఠానికి చెందిన గురువు పూజ సగిలి ప్రకాష్ ని ఖమ్మం నూతన పీఠాధిపతిగా నియమించారు .సగిలిప్రకాష్ యొక్క అభిషేక పుణ్య కార్యక్రమం ఘనంగా జరిగినది. హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు కార్డినల్ పూల అంథోని ఈ ఘనమైన అభిషేక కాండను ప్రధాన యాజకునిగా ఉండి సహా అభిషేక పీఠాధిపతులుగా బిషప్ గాలి బాలి కడప పీఠానికి అధిపతి,పాలనాధికారి మరియు బిషప్ ఉడుముల. బాల వరంగల్ పీఠాధిపతులు మరియు ఖమ్మం మేత్రాసన పాలానాధికారిచే ఈ కరుణగిరి పుణ్యక్షేత్రము బృహత్ దేవాలయ ప్రాంగణంలో, దివ్య బలి పూజ లో,ప్రార్ధనలతో మధుర, గానాలాపనలతో నిర్వర్తించినారు. ఈ శుభ కార్యానికి కేథలిక్ పోపు ప్రతినిధి ఢిల్లీ నుండి హాజరైనారు. వీరితోపాటు ఆంధ్ర తెలంగాణ తమిళనాడు ఇతర రాష్ట్రాలకు చెందిన బిషప్పులతో పాటు వందల మంది పూజ పూజ గురువులు ,కన్యా స్త్రీలు, బ్రదర్స్ తో పాటుగా దాదాపు 12 వేల పైగా కతోలిక విశ్వాసులు భక్తులు పాల్గొన్నారు. తదనంతరము బిషప్సగిలి. ప్రకాష్ కి ఖమ్మం పీఠకాపరులు , పూజ్య బిషప్ లు, కన్సల్టర్లు , డీన్లు, పూజ్యా గురువులు మఠవాసులు ,బంధువులు ఆత్మీయులు, ఎంతోమంది భక్తులు పూలమాలతో, గజమాలలతో, పరిమళమోసగుపూలదండలతో దృశ్యాలవలతో ,ఘనముగా సన్మానము చేసినారు. ఈ కార్యక్రమానికి ముందుగా ద్విచక్ర వాహనములతో భ్యారీ ర్యాలీతో కొత్త బస్టాండ్ నుండి ఘనముగా వారిని ఊరేగింపుగా కరుణగిరి పుణ్యక్షేత్రం వరకు, దాని ముఖ ద్వారము నుండి ,పూజా వస్త్రధారణ అయిన వారిని మేళతాళములతో నృత్యములతో అభిషేక పుణ్యస్థలమునకు తోడుకొని వచ్చినారు . ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థినిలు నృత్యం అందరిని అలరించాయి. ఈ పవిత్ర కార్య ముగింపులో నూతన పీఠాధిపతులు అందరికీ దేవుని శుభాశీస్సులు పలుకుతూ హృదయమారా వందనములు అందజేసినారు.

## పిల్లలకు టీకా కోసం వెళ్తే అవమానం.?



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) తమ పిల్లలకు టీకా వేయించేందుకు మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అవమానం జరిగిందని నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రెహమాన్ పర్వీన్ అనే నిరుపేద కుటుంబ దంపతులు బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ ఇద్దరి పిల్లలను టీకాలు వేయించడానికి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా టీకాలు వేసే సిబ్బంది తమపై చులకన భావంతో అవమానకరమైన మాటలతో అవమానించారని సిబ్బంది తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో అన్ని తీర్ల వసతులు ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా కృషి చేసన్తా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తుంటే ఇలాంటి సిబ్బంది నిర్లక్ష్య ధోరణితో విధులు నిర్వహించడం వల్ల ప్రజలకు అవమానాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి దృష్టి సారించి నిరుపేద ప్రజలకు గౌరవంతో కూడిన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు,ఈ విషయంపై సంబంధిత మండల స్థాయి అధికారికి వుదయం ప్రతినిధి వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

## ఆర్ట్స్ కళాశాలలో బుద్ధ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ!



హనుమకొండ, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని సెంట్రల్ లైబ్రరీ ముందు బుద్ధ విగ్ర ఏర్పాటుకు బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ .తాటికొండ రమేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటు వారి యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా ఉంటుందని అన్నారు. చరిత్రలో నిలిచిపోయిన మహా వ్యక్తుల ఆదర్శాలను నేటి యువతరానికి తెలియజేయడానికి విగ్రహాల ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని, విగ్రహాన్ని చూడగానే వ్యక్తిలో ఔన్నత్యం మార్పు చోటు చేసుకునే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఈ విగ్రహ దాత ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు విభాగంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా పని చేస్తున్నారని, బుద్ధ విగ్రహ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్ల రమేష్, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, బుద్ధ విగ్రహ దాత డాక్టర్ ప్రవీణ్ ,కళాశాల అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో మొక్కను నాటిన ఉపకులపతి:ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలోని బోధనేతర సిబ్బంది కార్యాలయం ముందు బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ .వాసుదేవ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రమేష్, కళాశాల సహాయక రిజిస్టర్, సరళ దేవి, డాక్టర్ రమేష్ రెడ్డి, బోధనేతర సిబ్బంది నాయకులు రాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం మొక్కలతో కలకలలాడుతుందని ఇంకా పచ్చదనం, పరిశు భ్రత కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధ నేత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బండలాగుడు పోటీలు ప్రారంభం





లింగాల ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): లింగాల మండల పరిధిలోని దారారం గ్రామంలో అట్టహాసంగా బండలాగుడు పోటీలను కాంగ్రెస్ పార్టీ తాలూకా నాయకులు కాశి అన్న యాదవ్,లింగాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు శ్రీనివాస రాథోడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులచే బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ క్రీడలు రైతులకు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ పోటీలను ప్రతి సంవత్సరం కూడా రైతులు జరుపుకుంటే ఆయా గ్రామాల రైతులు ఐక్యంగా ఉండటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య




సత్తుపల్లి ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి):సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం, తల్లాడ గ్రామానికి చెందిన గుండ్ల నాగయ్య కుమార్తె వివాహ నిశ్చయితార్ధ వేడుక హాజరైనా సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు మండల పార్టీ అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకట లాల్, దగ్గుల శ్రీనివాస రెడ్డి, సంగసాని శ్రీను, శివ తదితరులున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మోజు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



సత్తుపల్లి ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి):రంజాన్ మాస సందర్భంగా ఉపవాస దీక్షల్లో భాగంగా సత్తుపల్లి పట్టణ పరిధిలోని మసీదులలో ఎంపీ నామా నాగేశ్వరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుల్లో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి పట్టణ, మసీదు రోడ్లోని జామె మసీదు వద్ద ఇఫ్తార్ విందులో సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొనగా పట్టణంలోని పలు మసీదులలో నాయకులు పాల్గొని ఇఫ్తార్ విందుతో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులతో ప్రతి సంవత్సరం ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలపటం వారికి ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, అల్లా ఆశీస్సులు అందరికీ ఉ ండాలని ఆకాంక్షిస్తున్నట్లు సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, వేములపల్లి మదు, ఘఫర్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, మదార్, పర్వతనేని వేణు, అవినాష్, ఉదిష్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు : కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ శశాంక జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మానం సందర్భంగా మండుటెండల్లోనూ ఎంతో నియమ నిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వర్తించడం గొప్పవిషయమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో జీవించాలని,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు ప్రత్యేకప్రార్థనలు,
ఉపవాస దీక్షలు, దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలోనిమగ్నమైన ముస్లిం సోదరులు, అదే స్ఫూర్తితో గురువారం నాటి ఈద్-ఉల్-ఫితర్‌నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి.

**ఇప్పటివరకు 22 సార్లు రక్తదానం.**
**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎల్లగౌడ్.**



ఖానాపురం ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి):
రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మొడెం ఎలాగౌడ్ యూత్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి పిల్లల కోసం ఇప్పటివరకు 22 సార్లు రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు.

## కార్మికురాలు కమలపై దాడి చేసిన పి.శశి, రేఖలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి.!

**– ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ**



పరకాల, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ సఫాయి మహిళా కార్మికురాలు చుక్క కమల పై దాడి చేసి కులం పేరుతో దూషించిన 20వ వార్డు నివాసితులైన పల్లెబోయిన శశి, పల్లెబోయిన రేఖ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఊరిలోని చెత్త చెదారం కాలువలలోని కంపును శుభ్రం చేస్తూ ఉన్నతమైన సేవలందిస్తు ప్రాణాల్ని ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి వారి ఆరోగ్యాలను కూడా పట్టించుకోకుండా కోడి కూతకు ముందు లేసి రోడ్లు ఊడ్చి కాలువలు సాగు చేసి చెత్తాచెదాలను అంత తొలగించి వాడల్లో సువాసన వెదజల్లేలా సేవలందిస్తున్న మంచినీళ్లు అడగడానికి వెళ్లి గేటును తాకినందుకే మాదిగ మహిళ పారిశుద్ధ కార్మికురానిపై కులం పేరుతో దాడి బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్, గ్రామపంచాయతీ సఫాయి కార్మికుల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన అంకిరోనిపల్లి దీక్షిత్...



అచ్చంపేట2024 ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి )నాగర్ కర్నూలు జిల్లా....అచ్చంపేట మండలం, అంకిరోనిపల్లి గ్రామానికి చెందిన నేనావత్ రావ్లాల్ పెద్ద కుమారుడు అక్షిత్ బుధవారం రోజు వెలువడిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాలు వెలువడిన సందర్భంగా గుజరాత్ బాలచడిలో 6వ తరగతిలో సీట్ పొందడం జరిగింది.భారత సైనిక్ స్కూల్లో గ్రామం నుండి మొట్టమొదటి వ్యక్తిగా సీటు పొందినందుకు గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగస్తులు, శుభాకాంక్షలు తెలియజేస్తు సంతోషం వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నేనావత్ రాకేష్ నాయక్ అక్షిత్ తో పాటు తల్లిదండ్రులకు శుభాకాంక్షలుతో పాటు ధన్యవాదాలు తెలిపారు.తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహం, ఈ విధంగా తీర్చిదిద్దాయని భవిష్యత్తులో గ్రామంలో చాలామంది పిల్లలకు ఆదర్శంగా ఉంటాడని సంతోషం వ్యక్తపరిచారు.

## ఎంపీపీఎస్ మార్కెట్ యార్డు పాఠశాలలో అయోడిన్ పరీక్షలు...



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ ప్రాథమిక పాఠశాల మార్కెట్ యార్డు పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు అయోడిన్ లోపం ఉన్న విద్యార్థులను గుర్తించడం కోసం నిర్వహిస్తున్నారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్ భారత్ కుమార్ వరలక్ష్మి ఏఎన్ఎం బాలమణి కావ్య రాజేశ్వరి లక్ష్మణ్ తదితరుల పాల్గొన్నారు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు.

**ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా.**




నర్సంపేట ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ని వరంగల్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్యాల వినయ్ కుమార్ ~~గుప్తా మాట్లాడుతూ యంగ్ డైనమిక్~~ లీడర్ గంటా రవికుమార్ ఎప్పుడు సంతోషంగా ఇలా అందరి మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తల మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం అంతా మామూలు విషయం కాదని చిన్న వయసులోనే ఎందరో అభిమానం సంపాదించుకున్న గంట రవికుమార్ ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించి రాబోవు రోజులలో వరంగల్ జిల్లాలోని ఏదేని ఒక నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా పోటీ చేయాలని మీ కృషి, మీ స్ఫూర్తి, మీ క్రమశిక్షణ, మీ నిజాయితీ మిమ్ములను ఎల్లప్పుడూ గొప్ప లీడర్ గా నిలబెడుతుందని ఆ భద్రకాళి అమ్మవారి కృప ఎల్లప్పుడూ మీ మీద ఉంటుందని వాసవి మాత కృపా కటాక్షాలు కూడా మీకు ఎల్లప్పుడూ ఉండాలని వాసవి మాత ను వేడుకుంటున్నానని అన్నారు. మీలా సేవాభావం గల నాయకులు ఈ రోజుల్లో చాలా అరుదుగా ఉంటారని మీ పేరుని అభిమాని తన చేతి మీద పచ్చబొట్టుగా వేయించుకోవడం అంటే అది మామూలు విషయం కాదని అలాంటి అభిమానులను పొందడం చాలా గర్వకారణం అన్నారు.

## నేడు మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం... మహబూబ్ అలీ

అచ్చంపేట2024 ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు అచ్చంపేట అమరవీరుల స్తూపం దగ్గర జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ ల ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం ఐదు గంటలకు అమరవీరుల స్తూపం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాము. కాబట్టి మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ అభిమానులు కళాకారులు వివిధ సంఘాల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, మలిదశ ఉద్యమకారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మహబూబ్ అలి మలిదశ ఉద్యమకారుడు ఆటో యూనియన్ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల నోడల్ అధికారు లు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి.

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి):ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వేసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్,
డిఎఫ్ఓ సిధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి మూలాన్ని గుర్తించేది హెూమియోపతి వైద్యం!

**హెూమియోపతి గుళిక తో అనితర సాధ్యమైన వ్యాధులు నయం.!**

**– హెూమియోపతిక్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్**




మహబూబాబాద్, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) : సూక్ష్మమైన హెూమియోపతి గుళికతో అనితర సాధ్యమైన వ్యాధులను నయం చేయవచ్చునని, ప్రపంచంలో అతి తక్కువ ఖర్చుతో వ్యాధుల నుండి శాశ్వతమైన పరిష్కారం చూపించే హెూమియోపతి వైద్యాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం నాడు జిల్లా కేంద్రం లో హెూమియోపతి వైద్య ప్రదాత: డాక్టర్ శామ్యూల్ హానిమన్ 269 వ జయంతి ని పురస్కరించుకొని లి"ప్రపంచ హెూమియోపతి దినోత్సవ0"లి సందర్భంగా హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 158 దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో హెూమియోపతి విద్యను అభ్యసిస్తున్నారని, భారతదేశంలో సుమారు 150 వైద్య కళాశాలలు, 40 పీజీ వైద్య కళాశాలలు ఉండటమే కాకుండా, సుమారు మూడు లక్షల మంది సుశిక్షితులైన హెూమియోపతి వైద్యులు భారతదేశంలో హెూమియోపతి వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రపంచ హెూమియోపతి దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మున్సిపల్ కార్మికులకు ఉచితంగా హెూమియోపతి మందులను మరియు టీ– షర్ట్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎన్.ఎస్.ఎస్. అధికారి కూతురు సత్యనారాయణ, అరవింద ఎడ్యుకేషన్ సొసైటీ అధినేత చంద్రదేవ్, సమాజ సేవకులు దైద వెంకన్న, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రరావు, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సుంకర సంపత్ కుమార్, బేతి సతీష్, యాకూబీ, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి, మున్సిపల్ కార్మికులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి



చింతలమానేపల్లి, ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) మండలం డబ్బా గ్రామంలో మాలి సంఘం నాయకులు సమావేశం నిర్వహించి రేపు జరగబోయే మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ప్రభుత్వం తెలంగాణ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారికంగా ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ పేరును మహాత్మజ్యోతి బాపూలే ప్రజాభవన్గా మారుస్తున్నట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మాలి సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గుర్లే శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సదర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాలి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. పూలే దంపతులు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రగతిభవను కు జ్యోతిరావు పూలే ఈ నామకరణం చేయడంతో సార్థకతచేకూరిందని పేర్కొన్నారు. అదేవిధంగా రేపు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . అలాగే మాలీలకు ఎస్టీహెూదా కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలని పరామర్శించిన ఎంపీపీ.



ఖానాపురం ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామ చివారిలోని మోడల్ స్కూల్లోని విద్యార్థులకు చదువు చెప్తున్నా ఉపాధ్యాయురాలు హారికను గత ప్రిన్సిపాల్ దామర రాజేందర్ ప్రతిరోజు వేధింపులకు గురి చేస్తుండంతో తీవ్ర మనస్థాపానికి గురై ఉపాధ్యాయురాలు దోమల మందు (ఆల్ అవుట్ రేపిల్లోని మందు)ను త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వెంటనే తోటి ఉపాధ్యాయులు గమనించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఆస్పత్రికి వెళ్లి ఉపాధ్యాయురాలని పరామర్శించి మనోధైర్యం కల్పించి వేధింపులకు గురిచేసిన ప్రిన్సిపల్ పై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా చేస్తానని ఆత్మహత్యయత్నం చేసుకున్న ఉపాధ్యాయురాలుకు ఎంపీపీ తెలిపారు. ఎంపీపీ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్.కె మౌలానా, సింగ్ సుధాకర్, పిఆర్టియు సంఘం మండల అధ్యక్షుడు నెల్లూరు ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా యువనేత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ జన్మదిన వేడుకలు.

**అన్నా బాగుండాలంటూ రక్త దానం చేసిన అభిమానులు.**

**చేతి మీద పచ్చబొట్టుతో అభిమానాన్ని చాటుకున్న పరిమళ భన్నీ.**



నర్సంపేట నుండి రానా ప్రతాప్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించిన అభిమానులు.

నర్సంపేట ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, యువనేత, గంట రవికుమార్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివనగరలోని తన ఇంటి వద్ద రక్త దాన శిబిరం తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గత 30ఏళ్లుగా తన జన్మ దినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. అలాగే పెద్ద ఎత్తున గంట రవికుమార్ అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జన్మదిన శభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్త దానం చేసిన వారికి గంట రవికుమార్ సర్టిఫికెట్ అందజేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ఆపదలో ఉన్నవారిని కాపాడాలని కోరారు. నర్సంపేట నుండి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ కలిసి గంటా రవికుమార్ ని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## గత ప్రిన్సిపల్ కొంతమంది సిబ్బంది వేధింపులతో ఉపాధ్యాయురాలు ఆత్మహత్యయత్నం.

ఖానాపురం ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలోని గత ప్రిన్సిపల్ దామర రాజేందర్ తోపాటు మరి కొంతమంది తోటి ఉపాధ్యాయుల వేధింపులు తట్టుకోలేక మోడల్ స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు హారిక బుధవారం పాఠశాలలోని విధులు నిర్వహించుకుంటూ కలత చెంది పాఠశాలలోని దోమల మందు (ఆల్ అవుట్ (రీపిల్లోని మందు)ను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా తోటి ఉపాధ్యాయులు గమనించి వెంటనే 108 అంబులెన్స్కు ఫోన్ చేసి నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నట్లు ప్రస్తుత ప్రిన్సిపల్ సదాకర్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెలుపుతూ స్కూల్ ప్రారంభం నుంచి నేటి వరకు గత ప్రిన్సిపాల్ తో పాటు మరికొంతమంది తోటి ఉపాధ్యాయులు ప్రతిరోజు వివిధ రకాలుగా వేధింపులకు గురి చేసే వారిని తెలుపుతూ వేధింపులు తట్టుకోలేకనే ఈరోజు దోమల మందు తాగినట్లు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయురాలు తెలిపారు. ఇట్టి విషయంపై స్కూల్లోని పలు సెక్షన్ లోని పలువురు విద్యార్థులను సంప్రదించగా పలువురు విద్యార్థులు సైన్స్ టీచర్ ప్రతిరోజు మాకు అర్థమయ్యే రీతిలో చదువు చెప్పేదని మాకు ఇప్పటికే సిలబస్ పూర్తి అయిన మరల ప్రతిరోజు మాకు రివిజన్ చేస్తుందని టీచర్ చాలా మంచిదని పలువురు విద్యార్థులు తెలిపారు. మరలా ఇలాంటి సంఘటనలు ఉపాధ్యాయులకుగాని ఉపాధ్యాయురాలాగాని సిబ్బందిగాని ఏ పాఠశాలలో జరగకుండా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు గ్రామస్తులు తెలుపుతున్నారు.

## నేడే బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం...

**– హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్ రావు.**

**– గులాబీ సైనికులు కదిలి రావాలి– నూనె కుమార్ యాదవ్**



కొండపాక/వుదయం: బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కరువు తాండవిస్తుందని,ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. ఉమ్మడి కొండపాక మండల విలేకరుల సంఘం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దుద్దెడ వైష్ణవి గార్డెన్లో వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ఎత్తున సభ నిర్వహించడం జరుగుతున్నదని,గులాబీ సైనికులు కదలి రావాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం కోసం మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పరుపాటి వెంకటరామిరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి గ్రామాలలోని మాజీ తాజా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు వస్తున్నారని అన్నారు.

## మల్హార్ మండలంలో త్రాగునీరు సమస్య రాకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) మల్హార్ మండలంలోని లంబాడీ తండా, అన్సాన్ పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మల్హార్ మండలంలో మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో పర్యటించి మంచినీటి సరఫరా ప్రక్రియను క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారి, గ్రిడ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని తద్వారా మంచినీటి సమస్య ఏర్పడుతున్నట్లు తెలిపారు. మంచి నీటి సమస్యను వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో జియాలజిస్ట్ లు ద్వారా ప్రత్యేకంగా సర్వే నిర్వహించి భూగర్భ జలాల లభ్యతను పరిశీలించి నూతన బోర్ వెల్స్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను చేపడతామని తెలిపారు. బోర్ వెల్స్ ఏర్పాటు చేసిన తర్వాత కూడా నీటి లభ్యత తక్కువగా ఉంటే సింగరేణి సంస్థ సహకారంతో ట్యాంకర్ల ద్వారా ప్రతి ఆవాసానికి నిరంతరాయంగా మంచినీటిని సరఫరా చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంచినీటి సమస్య ఉన్న గ్రామాలలో తక్షణ పరిష్కారానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణతో సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన మేరకు నీటి సరఫరాకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, తహసీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శ్యాం సుందర్,గ్రిడ్ డిఈ పరమేశ్వరి, అర్ డబ్ల్యూఎస్ ఏఈ హరిత,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కు పాదం

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్






నారాయణపేట జిల్లా ఏప్రిల్ 10( వుదయం ప్రతినిధి) నకిలీ విత్తనాలు విక్రయించి వారిపై ఉక్కు పాదం మోపనున్నట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారాయణపేట మండలం సింగారం గ్రామంలో భారీగా నకిలీ పత్తి విత్తనాలు 8.85 క్వింటాళ్ళు పట్టుకున్నట్లు వాటి విలువ 8,85,000 ఉంటాయని ఆయన తెలిపారు. అంతేకాకనకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారి పై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మేవారి పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. నారాయణపేట మండలం సింగారం గ్రామంలో పూజారి మల్లప్ప ఇంట్లో దాదాపు 16 బ్యాగులలో ఎనిమిది క్వింటాళ్ల నకిలీ హెచ్ టి కాటన్ విత్తనాలను టాస్క్ ఫోర్స్, లోకల్ పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇవి కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా గుర్మత్కల్ తాలూకా మల్లాపూర్ గ్రామానికి చెందిన జాజాపురం నరసప్ప అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను రైచూర్లోని శక్తి నగర్ కు చెందిన బ్రహ్మయ్య కాటన్ మిల్ వద్ద తక్కువ రేటుకు దాదాపు 09 క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలు చేశారు. బొలెరో ఆటోలో తీసుకువచ్చి సింగారం గ్రామంలో తన మామ పూజారి మల్లప్ప ఇంట్లో నిల్వ చేయగా అందులో నుండి ఒక క్వింటల్ నకిలీ పత్తి విత్తనాలను ఉట్కూరు మండలం నిడుగుర్తికి చెందిన కురువ బుగ్గప్పకు అమ్మినారు. మంగళవారం విత్తనాలను నరసప్ప వేరే వ్యక్తులతో అమ్మడానికి ఇంటి వద్ద ఉండగా సంయుక్త దాడిలో నకిలీ పత్తి విత్తనాలు గుర్తించి వాటిని పట్టుకున్నట్లు ఎస్పి తెలిపారు. ఆ తర్వాత నిడుగుర్తి గ్రామానికి వెళ్లి కురువ బుగ్గప్ప వద్ద నుండి దాదాపు 85 కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నేరస్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మొత్తం నకిలీ విత్తనాలు 8 క్వింటాళ్ల 85 కిలోలు వాటి విలువ 8,85,000 రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. నకిలీ విత్తనాలను పట్టుకోవడంలో బాగా పనిచేసిన పోలీసు, అగ్రికల్చర్ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు.

రైతులు ఆరుగాలం కష్టపడి వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి కేసులలో రిపీట్ గా కేసులు నమోదు ఐతే అలాంటి వారిపై పీడీయాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా వివరించాలని లైసెన్స్ కలిగిన వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు తప్పకుండా తీసుకోవాలని ,వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా చేసిన, విక్రయిస్తున్నట్లు తెలిస్తే జిల్లా పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అధికారి శరత్ చంద్ర తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలు...







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ దుండిగల్ తాండలో 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజు సందర్బంగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్సీ సమక్షంలో వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేయించి శంకర్ నాయక్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్బంగా మేడ్చల్ జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకర్ నాయక్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధి దుండిగల్ తాండలో కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హాజరై శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, భారత్ కుమార్, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, కుంటి నాగరాజు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, రంజిత్ రెడ్డి, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, నాయకులు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజా ఆస్థులైన మంచినీటి పైపులైన్లు ధ్వంసం చేసినా,దుర్వినియోగం చేసినా వారిపై కేసులు నమోదు చేయండి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)

ప్రజా ఆస్థులైన మంచినీటి పైపులైన్లు ధ్వంసం చేసినా, దుర్వినియోగం చేసినా పోలీస్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మల్హార్ మండలంలో లంబాడీ తండా, అన్సార్ పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో పర్యటించి మంచినీటి సరఫరా ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశంపై ఐడివఓసి కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్,ఈ ఈ నిర్మలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రిటికల్ గ్రామాలను గుర్తించి మంచినీటి సమస్య రాకుండా పకడ్బందీ కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. అక్రమంగా నీటిని వినియోగిస్తే పోలీస్ కేస్ నమోదులు చేయాలన్నారు. చివరి పాయింట్ వరకు మిషన్ భగీరథ నీరు చేరాలని ఆయన పేర్కొన్నారు. మంచినీరు అందక ప్రజలు దాహంతో ఇబ్బంది పడకూడదని, ప్రజల సమస్యను పరిష్కరించాలని అన్నారు. నిధుల కొరత లేదని, నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ జారీతో పాటు సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. వచ్చే వారం నుండి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తానని నీటి సమస్య పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్య ఉంటే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, పట్టనట్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన సంబంధిత అధికారులను హెచ్చరించారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## ముమ్మరంగా ప్రచారం ప్రారంభించిన బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్





వెల్దండ ఏప్రిల్ 10 (వు ద యం ప్రతినిధి) కమలం గుర్తుకు ఓటేసి ఆదరిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలను అభివృద్ధి చేసి చూపిస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంట్ భాజపా అభ్యర్థి భరత్ ప్రసాద్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని కొ ట్ర తాండ,

కొ ట్ర , పోతే పెల్లి, ఎంజి తాండ, చెదురుపల్లి, అంకమనుకుంటా గ్రామాలలో జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎ న్నం శేఖర్ రెడ్డి ,

లతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు ప్రచారంలో భాజపా నేతలు మండల పార్టీ అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు జూలూరి బాలస్వామి, గుద్దేటి రామస్వామి, దుర్గాప్రసాద్, మోహన్ రెడ్డి, జంగయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హనుమంతరావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తండ్రి మాకునూరి హనుమంతరావు సీనియర్ న్యాయవాది 13వ రోజు కార్యక్రమం వారి నివాసంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

# వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈసందర్భంగా జాతర మహోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన జువ్వాడి కృష్ణారావుకు ఆలయ అర్చకులు తీర్థప్రచారాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు ఈకార్యక్రమంలో ఎంపిటిసి వెంకట్ రాజు గంగాధర్ జలేష్ రాజారెడ్డి శ్రీనివాస్ రమేష్ ఖ్యాతం తిరుపతిరెడ్డి వెంకట్ రెడ్డి రామరాజు రమేష్ పురుషోత్తం మండలంలోని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపిటిసిలు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వడ్డేపల్లి శంకర్ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): మోత్కూర్ మండలం పనకబండ గ్రామ చౌరస్థ లో క్రీ శే వడ్డేపల్లి లక్ష్మయ్య మాజీ వార్డు మెంబర్ వడ్డేపల్లి శంకర్ జ్ఞాపకార్థముగ చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వడ్డేపల్లి సైదమ్మ ,పరుషురాములు, రేణుక, నరేష్ రిబ్బను కటింగ్ చేసి స్టార్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో %వఇ% సర్పంచ్ సుధాగాని పాండు, పనకబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని ధర్మయ్య, బత్తిని శేఖర్, పరమేష్, మహేష్, నవీన్, సురేష్, నవీన్, స్వామి, రాజు, కూమార్, ధర్మయ్య, మొగులలు, శ్రీను, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత సాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

## – బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): గురువారం భువనగిరిలో సాయి కన్వెన్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని మోత్కూర్ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి కోరారు. మోత్కూర్ లో స్థానిక ఎస్వీఎం స్కూల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బూతు అధ్యక్షులు ఆ పై స్థాయిన ఉన్న నాయకులందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి అజయ పాటిల్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కొంతం నాగార్జున రెడ్డి దొంతి నరసింహారెడ్డి గౌరు శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చేకూరి మల్లేశం ఆరే శ్రీనివాస్ కార్యదర్శి కందుకూరి ప్రకాష్ సోషల్ మీడియా కన్వీనర్ జినుకల దశరథ ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు ఎడ్లరాం . కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నెపుసత్యనారాయణ . మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏషా పోయిన రమణ. భూత అధ్యక్షులు గొడుగు చంద్రమౌళి బత్తుల యాదగిరి నెలిగొండ మచ్చ గిరి నాయకులు భయాన్ని రాజు మాసిరెడ్డి టంగుటూరి వెంకన్న పురుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంటా రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



నర్సంపేట ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహంలో కలిసి శాలువా గజమాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాంఎగోగుల రాణా ప్రతాప్ రెడ్డి. మరియు నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్, నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, మండల ఇంచార్జ్ లు సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తాం



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 10( వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ గెలుపుకు కృషి చేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. స్థానిక సివిఆర్ భవన్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తన గెలుపు ఖాయమని ఆయన అన్నారు. అంతేకాక విద్యార్థి స్థాయిలో విద్యార్థి విభాగం అధ్యక్షునిగా పదవి బాధ్యతలు పొంది నేడు కాంగ్రెస్లో కీలక స్థానం సాధించానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలల లోపే 69 జీవోను తీసుకువచ్చేందుకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ,శివకుమార్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేసి సాధించారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రతిసారి 69 జీవో విషయంపై ప్రత్యేక చర్చ జరిపారని ఆయన అన్నారు. ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జన జాతర కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

# వడదెబ్బకు గురై ఉపాధి కూలీ మృతి



వెల్దండ ఏప్రిల్ 10 (వు ద యం ప్రతినిధి) వడదెబ్బకు గురై ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది వివరాలకెళ్తే మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన కొమ్ముదశరథం ఉపాధి హామీ పనులు చేస్తూ ఆకస్మికంగా అస్వస్థకు గురై పడిపోయాడు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు పేర్కొన్నారు ఘనంగా స్థలానికి మాజీ ఎంపీపీ జయప్రకాష్ వెళ్లి పరామర్శి మండల పరిషత్ కార్యాలయం ద్వారా ఇప్పుడు నీ కుటుంబ సభ్యులకు తక్షణ సాయం కింద 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ప్రభుత్వం ద్వారా కుటుంబానికి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు

# రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

రైతుల ఉసురు పోసుకుంటే ప్రభుత్వానికి పుట్టగతులుండవు.
రైతులకు ఎండిన పంటలకు ఎకరాకు ?25000ల పంట నష్ట పరిహారం ఇవ్వాలి
యాసంగి పంటకు క్వింటాలుకు?500ల భోనస్ ఇవ్వాలి
కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లిబోయినపల్లి వినోద్ కుమార్..
ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో ఎండిన పంటల పరిశీలన
రైతు రుణమాఫీ హామీ ఎటుపాయే
రైతులకు భోనస్ ఎగ్గొట్టడానికే కమిటీలు
రైతులు బాధలు పడుతున్న ప్రభుత్వానికి మానవత్వం లేదు
దేవాదుల నుంచి నీళ్ళు ఎందుకు ఎత్తిపోయడం లేదు
రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ



ఎల్కతుర్తి ఎప్రిల్ 10 (వుదయం ప్రతి నిది): ఎలాగూ అధికారంలోకి రామనే ఉద్దేశ్యంతో పీసీసీ అధ్యక్షుడి హెూదాలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు అబద్దాలు చెప్పి...తీరా ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రైతుల నోట్లో మట్టికొడుతున్నారని...రైతుల ఉసురు పోసుకుంటే ప్రభుత్వానికి పుట్టగతులుండవని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లిబోయినపల్లి వినోద్ కుమార్‌లి గారు అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గములోని ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో ఎండిన పంటలను మాజీ ఎమ్మెల్యే లివొడితల సతీష్ కుమార్‌లి, జడ్పీ చైర్మన్ లిసుధీర్ కుమార్‌లి గార్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లిబోయినపల్లి వినోద్ కుమార్‌లి గారు మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదని...కాంగ్రెస్ ప్రభుత్వ రైతులపై కక్షగట్టి తెచ్చిన కరువని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని...ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రైతుల బ్రతుకులు ఆగమైపోతున్నాయని అన్నారు. సాగు నీళ్ల లేక ఎండిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు ?25000ల పంట నష్ట పరిహారంతో పాటు...యాసంగి వరి పంటకు క్వింటాలు కు ?500ల భోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే ఏ ఒక్క రైతు పంట అమ్ముకోరని... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడానికే కమిటీల పేరుతో కాలయాపన చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే డిసెంబర్ 9 నాడు ?2లక్షల రుణమాఫీ చేస్తాం..రైతులు బ్యాంకులకు వెళ్లి రుణాలు తెచ్చుకోవాలని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రైతు రుణమాఫీపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మాయమాటలు మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు హామీలను అమలు చేయడం లేదన్నారు. రైతులకు ఎండిన పంటలకు?25000ల నష్ట పరిహారం, క్వింటాలు కు ?500ల భోనస్, 2లక్షలరైతు రుణమాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే ప్రాజెక్టుల్లో నీళు అడుగంటి పంటలు ఎండిపోయాయని...కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మాణం చేయిద్దని అప్పటి మహారాష్ట్ర సీఎం పృద్వీరాజ్ చౌహాన్ కు లేఖలు రాశారని...మహారాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఎకరం కూడా భూసేకర చేసేది లేదని వారు అప్పుడు మెలిక పెట్టడంతోనే ఆగిపోయిందన్నారు.
గోదావరి నది నుంచి నీళ్లు వృధాగా పోతున్న కూడా ప్రభుత్వం దేవాదుల పంప్ లను ఎందుకు నడపడం లేదని...విద్యుత్ బిల్లు పేరుతో ప్రభుత్వం రైతుల పొలాలను ఎండబెట్టే కార్యక్రమం చేస్తుందన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో గవర్నర్ విద్యాసాగర్ రావు, ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్ గార్ల వద్దకు వెళ్లి ఒప్పించి భూసేకరణ చేయించి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇక నుంచి పోరుబాట తప్పదని.. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా విడిచి పెట్టేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీపతి రవిందర్, స్వామి, రాజు, దేవేందర్ రావు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వాహనంలో తరలిస్తున్న నగదు పట్టివేత

నిజాంసాగర్, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి): ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనే ఉపేక్షించేది లేదని నిజాంసాగర్ ఎస్సై కె.సుధాకర్ అన్నారు. ఆయన తన పోలీసు బృందంతో కలిసి నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్‌పోస్టు వద్ద రోజూవారీగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నాందేడ్ జిల్లా, కాందాహార్ తాలూకా, పట్వాడా గ్రామానికి చెందిన సమీర్‌హుస్సేన్‌సాబ్ ఖురేషి అనే వ్యక్తి తన బొలేరో పికప్ వాహనంలో రూ 5.45 లక్షల రూపాయల నగదు తరలిస్తుండగా తనిఖీ బృందం అట్టి నగదును స్వాదీన పర్చుకున్నారు. నగదుకు సంబందించిన అతని వద్ద ఎలాంటి దృవపత్రాలు లేకపోవడంతో నగదును ఎన్నికల అధికారులకు అప్పగించడం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ ఎన్నికలు అయిపోయేంత వరకు తమతో పాటు 50 వేలకు మించి నగదు, బంగారం, విలువైన వస్తువులు తరలించకూడదని సూచించారు.



# తాగునిటీ సమస్యలు తేలేత్తకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

కమలాపూర్ ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శంబునిపల్లి గ్రామంలో ని నర్సరీలను పరిశీలించిన ఎంపీడీఓ గుండె.బాబు గ్రామంలో తాగునిటీ సమస్యలు రాకుండా చూడాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు మాజీ సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి నీటి సమస్యలు తలేత్తకుండా అధికారులకు వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు అనంతరం కమలాపూర్ ఎంపీడీఓ ఆఫీస్ లో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు మరియు ఉపాధి హామీ సిబ్బందికి ఉపాధి హామీ పనులపై, మంచినిటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశములో పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేయడం జరిగింది.
ప్రతి గ్రామములో ఉపాధి హామీ పనులు ఉదయము 6 గంటలకే ప్రారంభించి 11 గంటల వరకు ముగిసే విధంగా పనిచేయించాలని, ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలి కొలతల ప్రకారం పనిచేసి 300 రూపాయల వేతనము పొందే విధంగా అవగాహన వివిధ రూపాలలో కల్పించాలని, ఉపాధి హామీ పని స్థలములో నీడ, నీరు, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని ఆదేశించడం జరిగింది.



అదేవిధంగా ప్రతి గ్రామములో ప్రతి కుటుంబానికి మంచినీరు అందే విధంగా వేసవికాలంలో ఎలాంటి మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలని, ముఖ్యముగా పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ఉపాధి హామీ పనులను, మంచినీటి సరఫరా, నర్సరీ ని ప్రతిరోజు పరిశీలించాలని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి జి.విమలతో పాటు ఉపాధి హామీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# విప్లవ కళారంగ యోధుడు కానూరి తెలుగు కళారంగం ఉన్నంత కాలం బ్రతికే వుంటాడు.

**-జీవన్.**



బయ్యారం ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): విప్లవ కళారంగంలో భీష్ముడుగా పేరు గాంచిన యోధుడు కానూరి వెంకటేశ్వరరావు సృష్టించిన కళారూపాలు ప్రజలలో చైతన్య జ్వాలలు రగిలించాయని,ప్రజారచయితల సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ కవి, రచయిత జీవన్ అన్నారు. ఈరోజు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేణు అధ్యక్షతన బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కానూరి 9వ వర్ధంతి సభలో జీవన్ ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. జీవన్ ప్రసంగిస్తూ కానూరి కళల కారా?నా లాంటి వాడని,ప్రతిపోరాటాన్ని కళారూపంగా మలిచి సమాజానికి అందించిన గొప్ప వ్యక్తని,ఆయన సృజించని రంగం లేదని,ఆయన సృష్టించిన కళారూపాలు సజీవంగా సమాజం ముందున్నాయని అన్నారు. శ్రీకాకుళ సాయుధ పోరాటం నుండి గోదావరి లోయ రైతాంగ పోరాటం వరకు ఎమర్జెన్సీ చీకటి పాలన మొదలు ప్రభుత్వాల నిరంకుశ పాలన వరకు రాజ్యహింసని చీల్చి చెండాడుతూ ప్రజాపోరాటాలను ఎత్తిపడుతూ అనేక రకాల పాటలు రాయటంతో పాటు అద్భుతమైన కళా రూపాలను రూపొందించి స్వయంగా ఊరూరా ప్రదర్శించాడని జీవన్ అన్నారు. నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు పునాదులను ముప్పై సంవత్సరాల ముందే కానూరి గుర్తించి "రాముడో దేవుడో నీకిదేమి ఖర్మరో,రాజకీయ రొంపిలోకి నిన్నే లాగారురో"అంటూ వ్యంగ పాటలతో ప్రజలను జాగృతం చేశాడని అన్నారు. నోరులేని పీడితుల వైపు కవి,కళాకారుడు నిలబడాలని చెప్పిన కానూరి జీవిత కాలం పాటు అలాగే నిలబడ్డాడని అన్నారు.



ఈసభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్, కానూరి కూతురు అరుణ(బేబక్క), ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సి బాబురావు,న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె పద్మ, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు తారాచంద్,జిల్లా కార్యదర్శి చారి హరీష్ లు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, మోకాళ్ళ మురళీ క్రిష్ణ,శివారపు శ్రీధర్,బూర్క వెంకటయ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేశ్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాదారపు నాగరాజు, బోనగిరి మధు,అజయ్ తుడుం వీరభద్రం,సహాయ కార్యదర్శి ధనసరి కుమారి,గౌని భద్రయ్య,మాజీ సొసైటీ చైర్మెన్ రామగిరి బిక్షం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మాధంశెట్టి నాగేశ్వరరావు,అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎం గిరి,జిల్లా నాయకులు గజ్జి లింగన్న,పూనెం లింగన్న,బట్టు నాగేశ్వరరావు, మెంతిని కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): : మండలంలోని నాంచారిపేట గ్రామంలో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో పైళ్ల జంగా రెడ్డి, పైళ్ల ప్రసన్న కుమార్ రెడ్డి, బచ్చే శ్రీనివాస్, పిసరి పెంట రెడ్డి, గంధమల్ల భిక్షపతి, గంధమల్ల యాదయ్య, పైళ్ల నర్సింహ రెడ్డి, కప్పే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతరావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తండ్రి మాకునూరి హనుమంతరావు సీనియర్ న్యాయవాది 13వ రోజు కార్యక్రమం వారి నివాసంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

# రక్తదానం ప్రాణదానం...



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రవీణ్ నర్సింగ్ హెూమ్ లో చికిత్స పొందుతున్న బషీర్ (30) యువకుడికి రక్తం చాలా తక్కువగా ఉండడం వలన ఇట్టి విషయాన్ని ల్యాబ్ టెక్నీషియన్ రుద్ర సురేష్ కు తెలియజేయగా కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజుకు సమాచారం అందించగా విషయం తెలుసుకున్న పట్టణంలోని 24వ వార్డుకి చెందిన ఆర్ఏంపి బుదగుండ్ల శరత్ 16వ సారి తన రక్తాన్ని దానం చేశారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన శరత్ ను డాక్టర్ జీవన్ కుమార్ ఎండి పుప్పాల నాగరాజు రోగి బంధువులు తదితరులు అభినందించారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు మంజూరు చేయాలి...

*ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించిన మన్నెగూడెం చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు*



కోరుట్ల ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం మన్నెగూడెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన మన్నెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మన్నెగూడెం చుట్టుప్రక్కల గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రెండు వ్యవసాయ మోటర్లు చోరీ

మానకొండూరు, ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): శంకరపట్నం మండలం కేశవపట్నంకి చెందిన గొల్లిపెల్లి ఆంజనేయులు, గొల్లిపెల్లి రమేశ్ లు తమ పొలాలకు సాగునీరు కోరకు గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువలో రెండు మోటర్లు బిగించారు. కొన్ని రోజుల కింద వాటిని దొంగలు ఎత్తుకుపోగా, మల్లీ మోటర్లు కొనుకొచ్చారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున వారు పొలం దగ్గరికి వెళ్లగా మోటర్లు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఇలాంటి మోటార్ల దొంగతనాలు ఎక్కువైపోయాయి.

# గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చూసుకోవాలి.

**-ఎంపీడీవో సరోజ.**

లక్సెట్టిపేట ఏప్రిల్ 10: (వుదయం విలేఖరి): మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు అందరూ త్రాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సరోజ ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరోజా మాట్లాడుతూ. గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య వస్తే స్థానిక రైతుల బావుల వద్దకు వెళ్లి నీటిని పరీక్షించాలని



ఆదేశించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో 150 మంది కూలీలకు పని కల్పించాలన్నారు. వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే పని చేసి సమయాన్ని 6 నుంచి 10 వరకు పని చేసి వెళ్లాలని సూచించారు. నర్సరీలలో ఉండాలి, ప్రతి శుక్రవారం గ్రీన్ ఫ్రైడే నిర్వహించి మొక్కలకు నీరు పట్టించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో వెంకటరమణ, ఈసీ స్వామి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం

సనత్‌నగర్, ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ మెట్టుగూడ డివిజన్లోని విజయపురి కాలనీలో కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రాజకీయ కుట్రతో ఇంటి పై నిప్పు..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ వుదయం డోర్నకల్ మండలం అమ్మపాలేం గ్రామన్నికి చెందిన బిజెపి పార్టీ తెలంగాణ విమోచన కమిటీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కాపరబోయిన సత్యనారాయణ, ఇంటి పై కావాలని నిప్పు పెట్టడంతో విలువైన టేకు కర్రలు కాలిపోయాయని అవేదన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. డోర్నకల్ పట్టణంలో కొంతమంది మార్చడీలు ప్రభుత్వం భూమిని కబ్జా చేసి విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నారని, కబ్జాకి గురైన భూముల పై న్యాయ పోరాటం చేయడంతో నాపై ఇలాంటి దిగజారుడు చర్యలకు పాలుపడుతున్నారని, నాకు ప్రాణం ఉన్నంత వరకు గురైన భూములు ప్రభుత్వానికి రికవరీ చేసే ప్రజలకు అందిస్తానని తెలిపారు..

## బిజేపి ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆడేపు వెంకన్న

యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గా గ్రామానికి చెందిన ఆదేపు వెంకన్న నియామకం అయ్యారు. ఈ మేరకు మోటకొండూరు మండల అధ్యక్షుడు తండా కృష్ణ వారికి నియమకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదేపు వెంకన్న మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి లు యెల్లంల శ్రీధర్ రెడ్డి, ఆలేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.

చెన్నరావుపేట.,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): చిన్నారి మధుక్షితని కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ఆశీర్వదించారు..చెన్నారావుపేట మండలం కల్ నాయక్ తండా గ్రామానికి చెందిన బాధవత్ తిరుపతి-రజిత దంపతుల కుమార్తె మదుక్షిత కి ఆశీర్వాదం అందించారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఎల్లయ్యగూడెం ఎంపీటీసీ జిల్లా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి రమాబాయి మైబు సింగ్ రాథోడ్,మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్ నాయక్,కల్ నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్,శివరాం నాయక్,బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు



# 420 హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది

-స్వలాభం కోసం కొంత మంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినా బి. ఆర్. ఎస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదు
-ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు కాలేదు
- రైతుల రుణమాఫీకి దిక్కులేదు
-ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ మంచినీళ్ల మీద పెట్టడం లేదు
కాంగ్రెస్ లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు ధోరణి
-రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతాడు
-రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని, తరిమేద్దాం
-సీఎం గుంపు మేస్త్రి అయితే ప్రధాని తాపీ మేస్త్రి
ఇద్దరు కలిసి తెలంగాణ ను ఆగం చేయాలనుకుంటున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదని
-లోకల్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని బారీ మెజారిటీ తో గెలిపించుకుందాం
-ఉమ్మడి ఘట్కేసర్ మండల బి.ఆర్.ఎస్. సన్నాహక సమావేశంలో బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్









మేడిపల్లి ,ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎం.కె.బీ.ఆర్ కన్వేన్షన్ లో బుధవారం ఉమ్మడి ఘట్కేసర్ మండల బి.ఆర్.ఎస్. సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగుడా, బోడుప్పల్, పోచారం, , ఘట్కేసర్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు హాజరయ్యారు.

**ఈ సందర్భంగా బి. ఆర్. ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.....**

ఉగాది పచ్చడిలో ఉన్న ఆరు రుచుల మాదిరి జీవితంలో కూడా అన్నీ ఉంటాయని, స్వలాభం కోసం కొంత మంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినా మన పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు, ప్రజలు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్షం భాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, 420 హామిలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనిక్కింది.రైతులకిచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు కాలేదని, రుణమాఫీకి దిక్కులేదన్నారు,ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని,రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రి గా ఉండాలని కోరుకుంటున్నానన్నారు, నీ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదని , నీ పక్కనే ఉన్నాయన్నారు,ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ మంచినీళ్ల మీద పెట్టమన్నారు,రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారన్నారు, రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటాడన్నారు,లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటాడన్నారు,కాంగ్రెస్ లో రాహుల్, రేవంత్ రెండు నాలుకల ధోరణి అవాలంబిస్తున్నారన్నారు,ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతాడన్నారు,ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి నేను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు లేదని, ప్రజలందరూ ఆలోచించాలన్నారు, ఎవరు సంక్షేమ పథకాలు అందించారో వారికి ఓటు వేయాలన్నారు, పదేళ్లు దేశాన్ని నడిపిన మోదీ తెలంగాణకు రూపాయి ఇచ్చింది లేదని .ఒక్క రూపాయి కూడా తెలంగాణాలో రుణమాఫీ చేసింది లేదని ఎద్దెవా చేశారు,ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండడు, హుజురాబాద్ వెళ్ళిపోతాడు.లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలిరాముడిని మొక్కుదామన్నారు, బీజేపీని తొక్కుదామన్నారు, రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేస్తే తన్ని, తరిమేద్దమన్నారు,సీఎం గుంపు మెస్త్రి అయితే ప్రధాని తాపీ మేస్త్రి..ఇద్దరు కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారన్నారు,బీజేపీకి ప్రేమ ఉంటే భద్రాచలం రాముడికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలదని,అయోధ్యలో ఉన్నది రాముడే, భద్రాచలంలో ఉన్నది కూడా రాముడే..బీజేపీ మతోన్మాదాన్ని అరికట్టాలన్నారు,కారు గుర్తుకు ఓటు వేసి రాగిడిని గెలిపించాలన్నారు.

**-మాజీ మంత్రి మాల్లారెడ్డి మాట్లాడుతూ...**

మల్కాజిగిరి పార్లమెంట్లో రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజారిటీ ఖాయమన్నారు,20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న వ్యక్తి రాగిడి అన్నారు,బి.ఆర్.ఎస్. ను రెండు జాతీయ పార్టీలు కలిసినా ఏమి చేయలేవని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మోసం చేస్తుందని ప్రజలు ఉహించలేదన్నారు,నాలుగు నెలల్లోనే ప్రజలకు అర్ధమైందని,తెలంగాణా అభివృద్ధి పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందన్నారు,కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ కూడా తెలంగాణా ప్రజలకు చేసిందేమీ లేదని,ప్రజలందరూ బి.ఆర్.ఎస్. కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్లమెంట్ అభ్యర్థి రాగిడి మాట్లాడుతూ...

నన్ను నమ్మి మల్కాజిగిరి టికెట్ కేటాయించిన కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్న అన్నారు,తెలంగాణా అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందంటే పదేళ్ల కేసీఆర్ పాలనలోనే అని, బీజేపీ, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ లో ఉన్నారన్నారని ప్రజలు గమనించాలన్నారు.రాబోయే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలన్నారు.

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..**

హుజురాబాద్ లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుందన్నారు,20 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి హుజురాబాద్ ను అభివృద్ధి చేసింది లేదని,ఒక్కరోజు కూడా బొట్టు పెట్టని ఈటల నేడు హిందుత్వం గురించి మాట్లాడుతున్నాడన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన కేసీఆర్, కేటీఆర్ వెంట్రుక కూడా పీకలేరన్నారు,బీజేపీ తో కుమ్మక్కై కావాలనే మల్కాజిగిరి లో కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని నిలబెట్టారన్నారు, బి.ఆర్.ఎస్. కార్యకర్తలు అందరూ ధైర్యంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల కోసం కష్టపడాలని,మల్కాజిగిరి లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు,

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ పీర్జాదిగూడ నగరానికి ఎన్నో ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని, మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిలిచి భారీ మెజారిటితో గెలిపించి కేసీఆర్ కు గిఫ్ట్ గా ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమం లో నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన 2కె రన్

ప్రతి ఓటరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
ఓటును మించిన ఆయుధం లేదు...... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
బుల్లెట్ కన్నా బ్యాలెట్ గొప్పది
మే,13 న ప్రతి ఓటరు ఓటింగ్ లో పాల్గొని ఓటు వేయాలి.... హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్





హైదరాబాద్,ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి): ఓటును మించిన ఆయుధం లేదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకుస్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం శేర్లింగంపల్లి జోన్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ నుండి హైటెక్స్ రోడ్ మెటల్ చార్మినార్ వరకు 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 2కె రన్ ఉత్సాహంగాసాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 2కె రన్ లో పాల్గొనిప్రజాస్వామ్య పరిణతి చాటారు. అధికారులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ ,ట్రాన్స్ జెండర్లు,యువత, దివ్యాంగులు,వాకర్స్ అసోసియేషన్స్, సైకిలిస్ట్ అసోసియేషన్స్, పోలీసులు, విద్యార్థినివిద్యార్థులు, పెద్ద ఎత్తున 2కె రన్ లో భాగస్వాములయ్యారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ నుండి ప్రారంభమైన 2కె రన్ ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్, ప్రకాశంవంతమైన దేశం కోసం ఓటువేయాలి అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు పరుగులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలని, స్వేచ్ఛయుతంగా నైతిక ఓటింగ్ చేయాలని సూచించారు.రాష్ట్రంలో 3.30 కోట్ల ఓటర్లు ఉన్నారని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కువినియోగించుకోనట్లైతే ఓటు వృధా అవుతుందన్నారు. ఒక వ్యక్తికి దేశంలో ఎక్కడైనా ఒకచోట మాత్రమే ఓటు ఉండాలన్నారు.

పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరునమోదు చేసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్నఅవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకుతలొగ్గకుండా ఓటును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతంచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై క్షేత్ర పరిధి పరిశీలనతో చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. బాధ్యతగల పౌరులుగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని,"సి"విజిల్ యాప్ ను మొబైల్ ఫోన్లోడౌన్లోడ్ చేసుకుని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి పిర్యాదులుచేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన వంద నిమిషాల లోపు విచారణ చేసిచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2 కె రన్ లో పాల్గొన్న ప్రతిఒక్కరూ తమ ఇంట్లోవారిని,చుట్టుపక్కల వారిని తమ ఓటు హక్కు సద్వినియోగంచేసుకునేలా చైతన్యపరచాలన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ, బుల్లెట్ కన్నా బ్యాలెట్ పవర్ గొప్పదని, మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు.హైదరాబాద్ నగరం అన్నింటా ముందున్నా, ఓటింగ్ శాతం లో 50శాతం మించడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతమైనప్పటికీ, అందరూ చదువుకున్న వాళ్ళుఉన్నప్పటికీ, ఓటు వేయడంలో నిరాసక్తత చూపుతున్నారన్నారు. ఓటర్ జాబితాలో తమ పేరు ఉన్నది లేనిది చెక్ చేసుకోవాలని, లేనట్లయితే ఈ నెల 15 లోగా ఫారం -6 లో దరఖాస్తు చేసుకుని ఓ టు హక్కు పొందాలన్నారు.ఓటు హక్కు ఉన్న అందరూమే 13న జరుగు పోలింగ్ ప్రక్రియ లో పాల్గొని నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేయాలని , అదేవిధంగా మిగతా వారినిచైతన్య వరచాలని కోరారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ, శేర్లింగంపల్లి పెద్దనియోజక వర్గమని, ఏడు లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, ఆదాయం, చదువులోమాత్రమే కాదు, సామాజిక బాధ్యతలో కూడా ముందున్నామని నిరూపించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులుకల్పిస్తున్నామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఓటర్సర్వీస్ పోర్టల్ లో ఓ టర్లు తమ వివరాలను చెక్ చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసేలా ఇంటిలో, ఆఫీసులలో, బంధువులు,స్నేహితుల వద్ద ఓటు వేయడం పై మాట్లాడి అవగాహన కల్పించి అందరూ ఓటేసేలా చైతన్యం చేయాలని కోరారు.అనంతరం అందరితోఓటరు ప్రతిజ్ఞ చేయించారు. 2 కె రన్ లో టాప్ గా వచ్చిన 5 గురికిమెమొంటోలు అందజేసారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అదనపు కలెక్టర్ ప్రతిభా సింగ్, శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్, ఏసిపి,ఆయా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

## అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య
## ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్



శాయంపేట మార్చి10 (వుదయం ప్రతినిధి ) శాయంపేట మండల వర్కింగ్ జర్నలిస్టులు నూతన ప్రెస్ క్లబ్ కమిటీనీ టియుడబ్లుజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్, గౌరవ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు దుంపల మహేందర్ రెడ్డి, బాసాని నాగభూషణం, ఉపాధ్యక్షులుగా కొమ్ముల సతీష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు, తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. నిజం తప్పిన వ్యవస్థ పై మడమ తిప్పకుండా ప్రజలకు, ప్రభుత్వపాలకులకు వారధిగా అందర్నీ కలుపుకుని ముందుకు తీసుకు పోతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు బలిజే వేణు, కొత్తపల్లి నవీన్,మాలోతు దేవ్ సింగ్, తుడుం క్రాంతి కుమార్,కొడిమాల రాజేందర్, అంకేశ్వరపు వంశీ, చెన్నబోయిన బుచ్చిబాబు, బంక ప్రవీణ్,బాసాని మల్లికార్జున్, జక్కుల కృష్ణమూర్తి, సురేష్,గిరబోయిన రాజు,తుడుం రవిందర్,తుడుం రాజు పాల్గొన్నారు.

# ఎండిపోయిన వారి పంటలను పరిశీలించిన బోయినపల్లి వినోద్ కుమార్....



ఎల్కతుర్తి ఎప్రిల్ 10(వుదయం ప్రతి నిది) ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్. హుస్నాబాద్ మాజీ శాసనసభ సభ్యులు వోడితల సతీష్లి లికుమార్. హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్. లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మొగిలి. కిషన్ రావు. ప్రసాద్. సంపత్ రావు. వీరస్వామి. ల పొలాలను చూసి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పరిపాలనలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదని అన్నారు రైతుల కోసం మాజీలి లిముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రతి ఎకరాకు నీరు అందించేవారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి 200 ఎకరాలు పంట ఎండిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడి తోటి అధికారంలోకి వచ్చి మీము అధికారంలోకి వస్తే క్వింటాల్ వరి ధాన్యానికి 500 బోనాస్ ఇస్తామని మాయమాటలు చెప్పి రైతులను నమ్మించిందని అన్నారు . అందరికీ పంట పెట్టుబడి సాయం కూడా అందించలేదని ధ్వజమెత్తారు. మీరు రెండు లక్షల రూపాయలు రుణాలు తీసుకోండి మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫీ చేస్తాము అని మాయమాటలు చెప్పి రైతులను మోసం చేసి అధికారంలోకి రావడం జరిగింది అన్నారులి లిఅధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వలేని దుస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనిలి లిధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు నుండి నీరు తీసుకువచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య విధానమని మండిపడ్డారు. కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఓటు వేస్తే చివరికి వేసిన వారికి వెన్నుపోటు పొడిచిందని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్. రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు. స్థానిక ఎంపిటిసి యశోద రాజేశ్వరరావు. మండల యూత్ అధ్యక్షులులి లికొమ్మిడి మహిపాల్ రెడ్డి. సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత. సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి. దేవేందర్రావు. నాగేశ్వర్.రాజు మాధవరావు. రాజేశ్వరరావు. సమ్మయ్య.శివాజీ.మదర్.రాజ్ కుమార్. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్. యూత్ నాయకులు కృష్ణ సాయి. స్వామి రావు. కార్తీక్ . సాంబరాజు.అనిల్ రంజిత్ కుమార్.గణేష్.రైతులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులి

# మహాదేవపూర్ జడ్పిటిసి సేవలు అభినందనీయం

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ సేవలు అభినందనీయమని మహాదేవపూర్ మండల కేంద్రంలోని మజీదే ఖలీమ్ కమిటీ నాయకులు అజ్మత్, రఫీ లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ లు మహాదేవపూర్ మండలంలో మతాలకు అతీతంగా చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం ప్రజలను దృష్టిలో పెట్టుకొని 120 మందికి తన సొంత ఖర్చుతో రంజాన్ కానుకలను అందించారని తెలిపారు మతసామరస్యాన్ని చాటి చెప్పే విధంగా ముస్లిం ప్రజలకు కానుకలు అందించడంపై జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

# నేడు ఈద్-ఉల్-ఫితర్

## - ప్రత్యేక నమాజ్ కోసం ముస్తాబవుతున్న ఈద్గా లు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి) ముస్లింల పవిత్ర రంజాన్ మాసం బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముగిసింది. గురువారం రంజాన్ పండుగ ఉంటుందని ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ కోసం ఈద్గా ల వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయని ముస్లిం మత పెద్దలు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గా వద్ద మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎండ వేడిని తట్టుకునే విధంగా పెండాల్స్, షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర, తూడుకుర్తి, పెద్దాపూర్ తదితర గ్రామాలలో సైతం ఈద్గాలను ముస్తాబు చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద గురువారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక నమాజ్ ఉంటుంది. వేసేయ్ ప్రభావం వల్ల ఉదయం 9 గంటల లోపే ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నమాజ్ కోసం వచ్చే భక్తులు వేసవి తాపం దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటించాలని కోరుతున్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు

## ప్రతి నివాస ప్రాంతానికి తాగు నీటి సరఫరా జరిగేలా కార్యచరణ, వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కొనుగోలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్






నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన, వేసవికాలంలో జాగ్రత్తలు, పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , బుధ వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ , అదనపు కలెక్టర్లు,కుమార్ దీపక్ ,సీత రామ రావు ,జిల్లా అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాలొగొన్న జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ , మాట్లాడుతూ జిల్లా లో తీసుకొన్న చర్యల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , కి వివరించినారు.

జిల్లాలోని 20 మండలాల 461 గ్రామపంచాయతీలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఆయా చోట్ల నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తున్నామని అన్నారు. వివిధ కారణాల వల్ల నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నివాస ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందిస్తున్నామని అన్నారు. స్థానికంగా వనరులు అందుబాటులో లేని నివాస ప్రాంతాలకు నీటి సరఫరాకై వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగు నీటి ఎద్దడి నెలకొనకుండా అప్రమత్తతతో కూడిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా అలసత్వానికి తావులేకుండా అంకితభావంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఇంట్రా విలేజ్, పైప్ లైన్, వాటర్ పంపింగ్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఎక్కడికైనా పైప్ లైన్ లీకేజీలు ఏర్పడిన వెంటనే వాటిని సరి చేయాలని, చేతి పంపులు, బోరు బావుల మరమ్మతులను వెంటదివెంట జరిపించాల ని తెలిపినారు. నీటి ఎద్దడి నివారణ చర్యలలో చివరి ప్రయత్నంగా మాత్రమే అద్దె ట్యాంకర్లను వినియోగించాలని సూచించారు. పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి ఎద్దడి నెలకొనకుండా సమర్థవంతంగా పని చేయాలని అధికారులకు సూచించినాము అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలిపినారు

ఎండ తీవ్రత రోజు రోజుకు కు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కూలీలకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు . వడగాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపినారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రథమ చికిత్స కిట్లతో పాటు సైలైన్లను ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉంచాలని ప్రజలకు అందుబాటులో ఉండేలా మందులు, అంబులెన్సులతో వైద్యబృందాలు సిద్ధంగా ఉండేలా డీఎంహెచ్వో ఆదేశాలు జారీ చేసాము అని తెలిపినారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారుల కు అద్యేసాలు జారీ చేశామన్నారు . పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని , క్షేత్రస్థాయిలో మరో సారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని డి ఈ ఓ కి ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపీడీవో , పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని తెలిపినారు.

నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని వసతులతో 199 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక లక్ష 10 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు అంచనా వేయడం జరిగిందని, దీనికి అవసరం నిమిత్తం 27 లక్షల 50వేల గన్ని బ్యాగులు జిల్లాలో 23 లక్షల 72 వేల 500 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, డిఎంహెచ్వో సుధాకర్ లాల్, డీఈఓ గోవిందరాజులు, డీఎస్ఓ స్వామి కుమార్, డి ఎం సివిల్ సప్లై బాలరాజ్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డిపిఓ కృష్ణ, మార్కెటింగ్ అధికారిని బాలమణి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు సుధాకర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేత్కర్ జయంతోత్సవ కమిటీ నియామకం

## -అధ్యక్షుడుగా చిలుముల. లక్ష్మణ్



ధర్మపురి ఏప్రిల్ 10(వుదయం విలేకరి):మహానీయుల జయంతోత్సవ కమిటీ అధ్యక్షుడు గా చిలుముల లక్ష్మణ్ నియమకమయ్యారు. పట్టణంలో బుధవారం కర్నె అక్కపెల్లి కల్యాణ మండపంలో అంబేత్కర్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షుడుగా చిలుముల. లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా దుర్గం. రవీందర్, ఉపాధ్యక్షులుగా వెూలుగురి రవేుష్,జంజీరికాని భరత్,సంయుక్త కార్యదర్శులు పసుల బుచ్చన్న, కుంటల రాజ మల్లయ్య, కోశాధికారిగా గంధం రమేష్, ప్రచార కార్యదర్శిగా దేవి అంజి, గౌరవ అధ్యక్షులుగా పారుపల్లి రాజమల్లయ్య, రాగుల కాంతయ్య, ముఖ్య సలహాదారులుగా దుర్గం రాజన్న, కట్ట భువనేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ నియమాకానికి సహకరించిన అంబేద్కర్ సంఘం దళిత సంఘాల నాయకులకు నూతన అధ్యక్షుడు చిలుముల. లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం తో గురుతర బాధ్యత లు అప్పగించినందుకు కమిటీ అభివృద్ధి కి,సమస్యల పరిష్కారా నికి తన వంతు సహాయ సహకా రాలు అందిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అరికిల్ల సతీష్, దాసరి పురుషోత్తం, కట్ట లక్ష్మణ్, జిల్లపెల్లి రవి,కుంబల మల్లేష్, సుద్దాల నరేష్, ఆట అశోక్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చందోలి శ్రీనివాస్,కాంగ్రెస్ యూత్ నాయకు లు జంజిరికని గణేష్,ఆశ,సత్యనారాయణ,గంజైల. గంగాధర్,బరిగెల. ప్రశాంత్,కుంటాల శంకర్ తదిత రులు పాల్గొన్నారు.


# అంబేత్కర్ జయంతోత్సవ కమిటీ నియామకం

## -అధ్యక్షుడుగా చిలుముల. లక్ష్మణ్

ధర్మపురి ఏప్రిల్ 10(వుదయం విలేకరి):మహానీయుల జయంతోత్సవ కమిటీ అధ్యక్షుడు గా చిలుముల లక్ష్మణ్ నియమకమయ్యారు. పట్టణంలో బుధవారం కర్నె అక్కపెల్లి కల్యాణ మండపంలో అంబేత్కర్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షుడుగా చిలుముల. లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా దుర్గం. రవీందర్, ఉపాధ్యక్షులుగా వెూలుగురి రవేుష్,జంజీరికాని భరత్,సంయుక్త కార్యదర్శులు పసుల బుచ్చన్న, కుంటల రాజ మల్లయ్య, కోశాధికారిగా గంధం రమేష్, ప్రచార కార్యదర్శిగా దేవి అంజి, గౌరవ అధ్యక్షులుగా పారుపల్లి రాజమల్లయ్య, రాగుల కాంతయ్య, ముఖ్య సలహాదారులుగా దుర్గం రాజన్న, కట్ట భువనేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ నియమాకానికి సహకరించిన అంబేద్కర్ సంఘం దళిత సంఘాల నాయకులకు నూతన అధ్యక్షుడు చిలుముల. లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం తో గురుతర బాధ్యత లు అప్పగించినందుకు కమిటీ అభివృద్ధి కి,సమస్యల పరిష్కారా నికి తన వంతు సహాయ సహకా రాలు అందిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అరికిల్ల సతీష్, దాసరి పురుషోత్తం, కట్ట లక్ష్మణ్, జిల్లపెల్లి రవి,కుంబల మల్లేష్, సుద్దాల నరేష్, ఆట అశోక్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చందోలి శ్రీనివాస్,కాంగ్రెస్ యూత్ నాయకు లు జంజిరికని గణేష్,ఆశ,సత్యనారాయణ,గంజైల. గంగాధర్,బరిగెల. ప్రశాంత్,కుంటాల శంకర్ తదిత రులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయిని మృతికి సంతాపం



బాసర, ఏప్రిల్ 10 ( వుదయం ప్రతినిధి) బాసర మండలం లోని శ్రీ నాగభూషణ విద్యాలయం లో పనిచేసిన బిద్రెల్లి గ్రామానికి చెందిన కార్కెళ్ళికర్ సవిత అనే ఉపాధ్యాయురాలు మంగళవారం రోజు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం రోజు పాఠశాలలో ఆమె పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుతూ 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు మాట్లాడుతూ మేడం పనిచేసినన్ని రోజులు చాలా ఆక్టివ్ గా ఉండేదని పిల్లలకు ఎన్నో మంచి విషయాలు తెలిపేదని అందరితో కలిసి మెలిసి ఉండేదని అలాంటి మంచి మనిషి ఈ రోజు మన అందరి మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని విచారం వ్యక్తంచేశారు. ఆమె ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# మూలన పడేసిన సీసీ కెమెరాలు



బెల్లంపల్లి, ఎప్రిల్10 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలంలోని పౌర సరఫరాల శాఖ బియ్యం గోదాంలో మూలనపడేసిన సీసీ కెమెరాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మధ్యకాలంలో బియ్యం గోల్మాల్ అయినట్లు ఆరోపణలు వచ్చిన సీసీ కెమెరాలు ఏర్పటు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలు తావు లేకుండా ఉండేందుకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. అలాంటిది బీమిని, కన్నెపల్లి, తాండూర్, తదితర మండలాల రేషన్ షాపులకు, ప్రభుత్వ పాఠశాలలకు, గురుకుల, కస్తూరిబా హస్టళ్లకు, అంగన్వాడీ సెంటర్లకు ప్రతి నెల సన్న బియ్యం సరఫరా చేస్తుంటారు. లక్షలు విలువ చేసే బియ్యం గోదాంలోసివిల్ సప్లైఅధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలకు సందేహం కలుగుతుంది. గతంలో మండలంలోని కిష్టంపేట ప్రైవేట్ కిరాయి బిల్డింగ్ లో ఉన్నప్పుడు సీసీ కెమెరాలు ఉండే రెండేళ్ళ క్రితం ప్రభుత్వం నిర్మించిన గోదాం లోకి షిఫ్ట్ చేశారు. కానీ సిసి కెమెరాలు బిగించడం మరిచిపోయారా లేదంటే కావాలనే చేస్తున్నారా రెవెన్యూ అధికారులకే తెలియాలి. ఉరికి దూరంగా ఉన్న ఈ గోదాములో లక్షల విలువ చేసే బియ్యం నిలువ ఉంటుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పౌర సరఫరాల గోదాం లో మూలకు ఉన్న సీసీ కెమెరాల బిగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నదేవరూ ?

## పార్లమెంట్ లో పదేళ్లుగా పెట్టని బీసీ బిల్లు...
## బీసీలను అన్ని రంగాల్లో విస్మరిస్తున్న పాలకులు...
## బీసీ ఓట్ బ్యాంకు ప్రదానంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం...
## నేడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి...





జగిత్యాల ఏప్రిల్ 10 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) సామాజిక సంస్కర్తల దార్శనికుడు సామాజిక న్యాయ పితామహుడు బలహీన వర్గాల చైతన్య స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు 19వ శతాబ్దంలో జ్యోతిభాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహెూన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు చట్టపరంగా ఎలాంటి వివక్షత తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సామాజిక న్యాయం హక్కులు దక్కాలని పూలే జీవితాంతం పరితపించారు మహనీయుల జయంతి వర్ధంతి రోజుల్లో బీసీల హక్కుల గురించి పోటీలు పడుతూ ఉపాన్యాసాలు ఇచ్చే ప్రజాప్రతినిధులు బీసీల డిమాండ్ల పరిష్కారం అనే అంశంపై బీసీ వర్గాలు నిర్విరామంగా తమ గొంతులను వినిపించినా పట్టించుకోకుండా తమ పబ్బం గడుపుకుంటున్నారు ఎస్సీ ఎస్టీ మైనార్టీలను బుజ్జగిస్తూ బీసీ లను విస్మరిస్తున్నారని బీసీ లకు సామాజిక న్యాయం దక్కేదెన్నడూ అంటూ బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఆరోపిస్తున్నారు వివక్ష లేకుండా సమ న్యాయాన్ని చాటి చెప్పిన పూలే మహనీయుని జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం

అన్ని రంగాల్లో అన్యాయమే...

జిల్లాలో అన్ని రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని టీబీసీ జేఏసి అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తదితర బీసీ కుల సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిరుద్యోగులు బీసీ రుణాలు పొందడానికి పదేళ్లుగా ఎదురుచూస్తున్నారు స్వయం ఉపాధి ఋణాలు మంజూరుకు ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు అయ్యాయని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు జిల్లాలో బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య 20 వేలకు పైగానే ఉంది విదేశీ విద్య రుణాలు బీసీ విద్యార్థులకి అందని ద్రాక్షలే తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కూడా అన్ని పార్టీల్లో అన్యాయమే జరుగుతోంది విద్యా ఉద్యోగాల్లో కొల్లగొట్టినట్లు రాజకీయాల్లో కూడా కొల్లగొట్టడం సామాజిక న్యాయం అనిపించుకోదు.

అతీగతీ లేని బీసీ బిల్లు..

పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని దేశ వ్యాప్తంగా బీసీ సంఘాలు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు పదేళ్ళతరబడి చేస్తున్నా స్పందన లేదు బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని కేంద్రంలో ఓబిసి లకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మండల్ కమిషన్ నివేదికలను అమలు చేయాలని జిల్లాలో టీబీసీ జేఏసి అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో టీబీసీ జేఏసీ తరుచుగా ఉద్యమాలు చేస్తున్నారు ఇతర బీసీ కుల సంక్షేమ సంఘాలు సైతం ఉద్యమిస్తున్నాయి

బీసీ ల డిమాండ్ల పరిష్కారమే పూలేకు నిజమైన నివాళి...

హరి ఆశోక్ కుమార్ న్యాయవాది రాష్ట్ర అధ్యక్షులు టీబీసీ జేఏసి

సామాజిక వ్యవస్థలో సింహ భాగంగా ఉన్న బీసీల డిమాండ్ల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నా రాష్ట్రంలో కేంద్రంలో పదేళ్లుగా పాలకులు పట్టించుకోవడం లేదు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఇంటింటి సమగ్ర కుల గణన కోసం 150 కోట్ల రూపాయలు చేయించడానికి కుల సంఘాలకు ప్రత్యేక కార్పొరేషన్లు నిర్ణయం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం బీసీ కుల గణన అనంతరం బీసీ సబ్ ప్లాన్ చేస్తామని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం లోక్ సభ కు ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా కేంద్రంలో వచ్చే ఏ ప్రభుత్వమైనా బీసీ లను విస్మరించక పూలే స్ఫూర్తితో బీసీలకు న్యాయం చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం వలె బీసీలకు సైతం అట్రాసిటీ చట్టం వర్తింపజేయాలని పూలే జయంతిని బీసీ వర్గాలు వైభవంగా జరుపు కోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ సెలవును ప్రకటించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర పాలకులదేనని మా బీసీ జేఏసి తరపున సూచిస్తున్నాం

# మతిన్ ఖాన్ నియామకంపై హర్షం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అబ్జర్వర్ గా ఎండి, మతిన్ ఖాన్ నియామకంపై కాలేశ్వర దేవస్థానం మాజీ డైరెక్టర్ సిద్ధాంతి భాను ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పామరాజ్ విజయ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఇర్షాద్, అస్రార్ ఖురేషి, మిర్జా అక్తర్ అహ్మద్ బేగ్, లు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అబ్జర్వర్ గా కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు అదే కాక రానున్న రోజుల్లో మతిన్ ఖాన్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నిబద్ధతతో వంశీకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి): నిబద్ధతలో వంశీకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ అన్నారు బుధవారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు పార్లమెంట్ ఎన్నికలలో సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అబ్జర్వర్ గా తనను నియమించిన ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి అదనపు బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచిన ఆరు గ్యారెంటీ ల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ సోనియా గాంధీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 10( వుదయం ప్రతినిధి): ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఈద్గలు, మసీద్ ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరు సోదర భావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మధ్యమలు అయినా ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ వాటిలో ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదు అని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సమాజంలో శాంతి స్థాపన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, తదితరుల .

# నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన "పులివర్తి నాని

**- టిడిపిలో చేరిన 10 వైసీపీ కుటుంబాలు.**



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్10(వుదయం ప్రతినిధి): రామచంద్రాపురంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ మండలం నుంచే మెజార్టీ ప్రారంభంకావాలని పార్టీ శ్రేణులకు పులివర్తి నాని పిలుపునిచ్చారు. రామచంద్రాపురంలో మండలంలో తెలుగుదేశంపార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని వారందరి ని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఈ సారి మండలంలో మెజారిటీ అత్యధికంగా వచ్చేలా కృషిచేద్దామన్నారు.స్థానికంగా ప్రజలు వైసీపీ నాయకుల తీరుతో విసిగిపోయారని, ఇప్పటికే చాలామంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈరోజు రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి పంచాయతీ, పద్మవల్లి పురానికి చెందిన 10 కుటుంబాలు కిరణ్, సుబ్బయ్య, జానకిరామ్, వెంకట్రామయ్య, వెంకటసుబ్బయ్య, మునిరత్నం, నాగభూషణం, రఘు మరియు తదితరులు పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు.

పులివర్తి నాని పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి విధి, విధానాలు నచ్చక పార్టీకి దూరంగా ఉన్న వారందరిని ప్రోత్సహించి టీడీపీలోకి ఆహ్వానం పలకాలని కొత్తగా పార్టీలో చేరిన వారికి తెలిపారు.

# 'ఇన్వెస్కో'లో హిందుజా సంస్థకు వాటాలు

ముంబై: మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్కో అసెట్ మేనేజ్మెంట్ ఇండియా (ఐఏఎంఐ)లో 60 శాతం వాటాలు కొనుగోలు చేస్తున్నట్లు హిందుజా గ్రూప్ సంస్థ ఇండస్ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ (ఐఐహెచ్ఎల్) వెల్లడించింది. ఇందుకు సంబంధించి జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు ఐఐహెచ్ఎల్, ఇన్వెస్కో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివరించింది. దీని ద్వారా ఐఏఎంఐలో ఐఐహెచ్ఎల్‌కు 60 శాతం, ఇన్వెస్కోకు 40% వాటాలు ఉంటాయి. 1.6 లక్షల కోట్ల డాలర్ల విలువ చేసే అసెట్స్‌ను నిర్వహించే అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ దిగ్గజం ఇన్వెస్కోకి ఐఏఎంఐ భారత విభాగంగా ఉంది. లోటస్ ఇండియా అసెట్ మేనేజ్‌మెంట్‌ను కొనుగోలు చేయడం ద్వారా 2008 ఆఖర్లో భారత మార్కెట్లో కార్యకలాపాలు ప్రారంభించింది. 2024 మార్చి 31 నాటికి ఐఏఎంఐ ఏయూఎం (నిర్వహణలో ఉన్న ఆస్తులు) రూ. 85,393 కోట్లుగా ఉండగా, దేశవ్యాప్తంగా 40 నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. సంస్థకు హైదరాబాద్‌లో ఎంటర్‌ప్రైజ్ సెంటర్ కూడా ఉంది. ఇందులో 1,700 మంది పైచిలుకు ఉద్యోగులు ఉన్నారు.

# చిన్న హనుమాన్ జయంతికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి...

**- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సూపరేండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్**







జగిత్యాల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా సూపరేండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి నేరాలకు తావులేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆలయ పరిసరాల్లో మాలవిరమణ క్యూలైన్లలో వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు ఈకార్యక్రమంలో ఎస్పీ తో పాటు డిఎస్పి రఘుచందర్ మల్యాల సిఐ రవి ఎస్ఐ రహీం తదితరులు పాల్గొన్నారు

# చెంచు విద్యార్థులకు బట్టలు పంపిణీ చేసిన రాజు...




అచ్చంపేట2024 ఏప్రిల్10 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా...ఆచ్చంపేట పట్టణంలో వనవాసి కళ్యాణ పరిషత్ లో చదువుకుంటున్న దాదాపు 40 మంది చెంచు విద్యార్థులకు ఎస్ రాజు తన తాత, అమ్మమ్మ ల జ్ఞాపకార్థంగా ఉగాది పండుగ రోజున చెంచు విద్యార్థులకు ఒక్కొక్కరికి 3 జతల బట్టలు ఇచ్చి అందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా వనవాసీ కళ్యాణ పరిషత్ లో చదువుకుంటున్న ఈ చెంచు విద్యార్థుల కోసం 10 క్వింటల్స్ బియ్యం ఇస్తాను అని ఈ సందర్భంగా ఒప్పు కోవడం జరిగింది.

# పరామర్శించిన జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్



కల్వకుర్తి ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలోని తలకొండపల్లి మండల సంగాయిపల్లి గ్రామానికి చెందిన యోన్నం దివాకర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాదులోని మ్యాక్స్ కూర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు సమాచారం తెలుసుకున్నఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆసుపత్రికి వెళ్లి యోన్నం దివాకర్ రెడ్డిని పరామర్శించి.మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వేదం ఉదయ శంకర్, తిరుపతి యువ నాయకులు సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను కాపాడి మానవత్వం చాటుకున్న - దైద రవీందర్



కట్టంగూరు ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి): కట్టంగూరు మండలానికి చెందిన మేడి ఇద్దయ్య , పాపులు మరియు వారి మనుమరాలు మిర్యాలగూడలో ని కుమార్తె వద్దకు వెళ్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు నార్కెట్ పల్లి - అద్దంకి హైవే కుక్కడం గ్రామ సమీపంలో ప్రమాదానికి గురై నాలుగైదు పల్టీలు కొట్టి నుజ్జునుజ్జు అయింది వారు కార్లో ఇరుక్కుని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న క్రమంలో అదే సమయంలోఅటుగా వెళ్తున్నకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్.తమ ముందే ప్రమాదం జరగటంతో వెంటనే స్పందించి కారు అద్దాలు పగులగొట్టి డోర్ ఓపెన్ చేసారు వారిని బయటకు తీసి ప్రాణాపాయం నుంచి కాపాడి మంచి నీరు తాపించి క్షతగాత్రులను అంబులెన్స్ లో మిర్యాలగూడలో ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను సన్మానించిన చెదలు సత్యనారాయణ



కోరుట్ల ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఏసుకొని గుట్ట వద్ద గల జువ్వాడి భవన్ లో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందన పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గ అబ్జర్వర్ పెద్దెల్లి ప్రకాష్ ని పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చేదలు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లేటి మహిపాల్ రెడ్డి పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుందలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం





నిజాంసాగర్, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలకేంద్రంలో గల బండాయప్ప ఫంక్షన్‌హాల్‌లో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌లు పాల్గొనగా ముందుగా బండాయప్ప మఠంలో మఠాధిపతి సోమాయప్ప స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సోమాయప్ప స్వామి అతిథులను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో దామోదర రాజనర్సింహ మాట్లాడారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి జహిరాబాద్ నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలియజేసి ప్రజలకు ఓట్లు అడగాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జహిరాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఫ్యానుకు విరిగిన రెక్కలు.

**- టీడీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ వర్గం.**



తిరుపతి జిల్లా,చంద్రగిరి ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి) : సైకిల్ జోరుకు ఫ్యాన్ రెక్కలు ఒక్కొక్కటిగా విరుగుతున్నాయి. మొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త రమణమూర్తి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరగా నేడు చంద్రగిరి టౌన్ కు చెందిన మాజీ ఎంపీటీసీ నవనీతమ్మ, మునిరామి రెడ్డి, అరుణ, చెంగమ్మ, లక్ష్మీ మరి కొందరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు లేదని అందుకే పార్టీని వీడుతున్నట్లు నవనీతమ్మ తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోసం ఎంత కష్టపడ్డామో అంతకు పదిరెట్లు పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయిం చక పోవడం పై


**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబే త్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం**



ధర్మపురి ఏప్రిల్ 10(వుదయం విలేకరి): తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు ఉంటే ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకపోవడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లు మాదిగలకు కేటాయించక పోవడా నికి నిరసిస్తూ మండల అధ్యక్షుడు చెందోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జాకి సతీష్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పూర్తిగా మాలల పార్టీగా మారింది ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తన మాల కులస్తులకే ఎంపీ సీట్లు కేటాయి స్తున్నారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతిలో బందీ అయ్యాడని ఆరోపించారు.మాదిగ జనాభా 75 శాతం ఉంటే ఇవ్వవలసిన మూడు స్థానాలలో కనీసం రెండు సీట్లు కూడా కేటాయించకుండా మాదిగలను అనిచివేతకు గురి చేస్తున్నారు. సామాజిక న్యాయాన్ని గెలిపించే దిశగా అడుగులు వేస్తాం అంటూ మా సామాజిక వర్గాల ఓట్లను తన పార్టీ వైపు మలుచు కునేందుకే ఎన్నో ఎత్తుగడలు వేసినట్టుగా కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు ఎదిగిన మాదిగలకు సామాజిక న్యాయాన్ని అందిస్తాము అండగా ఉంటాము అన్నమాట మరిచి నేడు మాది గలకే సీట్లు లేకుండా చేసి ,మాదిగ నాయకులను ఊరిస్తున్న వైనం కనబడుతుంది.సీఎం రేవంత్ రెడ్డి మా మాదిగల అణచివేతకు గురి చేస్తున్న మీ కాంగ్రెస్ పార్టీని ప్రస్తుత పార్లమెంట్ ఎలక్షన్ లలో ఓడిస్తా మని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పరిపెల్లి లక్ష్మణ్,ప్రచార కార్యదర్శి బరిగేల ప్రసాద్,కార్యదర్శి దూడ లక్ష్మణ్,సంయుక్త కార్యదర్శి మామిడిపెల్లి గణేష్,సీనియర్ నాయకులు రాయిల్లా రవి కుమార్, సాంస్కృతిక కార్యదర్శి జిల్లపెల్లి లింగన్న,వివిధ గ్రామాల అధ్యక్షు లు,జిల్లాపెల్లి భీమయ్య,మొరుగుం టి దినేష్,అంతర్పుల రాజన్న, బత్తిని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల్లో సమాచార హక్కు చట్టం పై నిర్లక్ష్యం.

తిరుపతి జిల్లా,చంద్రగిరి, యర్రవారిపాళెం, ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి):సమాచార హక్కుచట్టం 2005 పై అధికారుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఆలస్యం అవుతుంది. అధికారులు ధరఖాస్తు చేసుకున్న అర్జీ దారులకు సమాచారం ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ధరఖాస్తు చేసుకున్న అర్జీ దారులకు సమచారం 30 రోజుల్లోపు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ కొంత మంది అధికారుల తీరుతో మరింత ఆలస్యం అవుతుంది.మరీ యర్రవారిపాళెం మండలం లో ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో నెలలు తరబడి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్జీదారులకు సరైన సమాచారం కానీ సమాధానం కూడా ఇవ్వలేదు. (యం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) ఉపాది హామీ పథకం లో నెరబైలు పంచాయతీ పరిధిలోని ఊటబావులపల్లి, కొంగరవాండ్ల పల్లి, నెరబైలు గ్రామాల్లో జరిగిన పనుల వివరాల ను మరియు పనులను చేసిన ఫొటో లను, బిల్లులు పూర్తి వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా28.12.2023 తేదినా, మూడు నెలల క్రితం ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. అయితే ఈ సమాచార హక్కు చట్టం సమాచార అధికారి,(మొదటి అప్పీలేట్ అదికారి) ఎంపిడిఓ (పి ఓ) అదనపు ప్రచార సమాచార అధికారి (ఏ పి ఓ) కానీ నెలల గడుస్తున్నా సరైన సమాధానం, కానీ సమాచారం అందించ లేదు కదా సమాదానం కూడా ఇస్తామని, గాని ఇవ్వడం జరగదు




అని కానీ చెప్ప లేదు ఎందుకు స హ చట్టం పై ఎందుకింత నిర్లక్ష్యం అని ధరఖాస్తు దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా చిన్నారి ఆకృతి పుట్టినరోజు వేడుకలు



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి: భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ కుమార్తె చిన్నారి ఆకృతి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం తమ చావా ఫౌండేషన్ ద్వారా నిర్వహించు కార్యక్రమాలైన చలివేంద్రం ఏర్పాటు మరియు రంజాన్ తోఫా ను చిన్నారి ఆకృతి చేతుల మీదుగా అందజేశారు. ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులను తమ ఫౌండేషన్ ద్వారా అందిస్తూ ఉంటారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రంజాన్ సందర్భంగా తమ హాస్పిటల్ వద్ద పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. మరియు వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల కోసం వారి దాహం తీర్చేందుకుగాను ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఆకృతి పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేతి మీదగా ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను పలువురు డాక్టర్ ని మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా రాజకుమార్ డాక్టర్ చావా ఆశ్లేష మరియు చావా ఫౌండేషన్ అధినేత చావా లింగారావు వారి సతీమణి చావా అనురాధ చావా పృధ్వితేజ మాస్టర్ చాలా తారక్ నంద అమ్మమ్మ తాతయ్య లక్ష్మీ కుమారి సాంబశివరావు హాజరయ్యారు.

# ట్రాక్టర్ బైక్ డీ ఒకరు మృతి, మరొకరికి గాయాలు





లక్శెట్టిపేట ఏప్రిల్ 10:( వుదయం విలేఖరి): పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన జెల్లపల్లి ప్రణయ్ రాజ్ అనే 27సంవత్సరాల యువకుడు మృతి చెందగా ఎనగందుల సాయి కుమార్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. మృతుడు ప్రణయ్ రాజ్ మరియు తన స్నేహితుడైన సాయికుమార్ ఇద్దరు పని నిమిత్తం బైక్ పై లక్శెట్టిపేట వచ్చి తిరిగి తాళ్లపేట వెళ్తుండగా రాత్రి 8గంటల సమయంలో కొత్తూరు వైపు నుండి కరీంనగర్ చౌరస్తా వైపు వస్తున్న %ూ19ు%2630 నెబర్ గల ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్ లో మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే ప్రణయ్ రాజ్ చనిపోయాడని చెప్పారు. గాయపడ్డ సాయికుమార్ మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదు. మృతుని తల్లి బెల్లపల్లి అల్పన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి...

- కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎన్ బి అర్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10,(వుదయం ప్రతినిధి): మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం మహేందర్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సూరారం కాలనీలోని రాజీవ్ గృహకల్ప, 60 గజాల నుండి తెలుగు తల్లి నగర్, సాయిబాబా నగర్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంతు రెడ్డీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సా రెడ్డి భూపతి రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్స్ పార్టీ ఆరు గ్యారంటిలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, కాంగ్రెస్స్ పార్టీకి అత్యధిక స్థానాలలో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జోస్నా శివారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, బొంగోనూరి శ్రీనివాస్ రెడ్డి, బండి శామ్ గౌడ్, ఎన్ఎం సీ సీనియర్ నాయకుడు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజ శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు అంజలి, ప్రధాన కార్యదర్శి రఫీయ బేగం, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, ఏ,బీ బ్లాక్ అధ్యక్షులు, డీ సీ సీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ అవిజే జేమ్స్,మరియు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడి సర్వీస్ పూర్తిగా తొలగించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి బుట్టపల్లి అనురాధ



యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 10 వుదయం ప్రతినిధి : గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడ్డ ప్రధానోపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిని సర్వీస్ నుండి పూర్తిగా తొలగించి విచారణ వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను పరామర్శించి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అన్నెపర్తి మమత మహిళా సంఘాల ప్రతినిధులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు భాధ్యతను విస్మరించి మద్యం సేవించి విధులకు హాజరై విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సంవత్సర కాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతూ తల్లిదండ్రులకు ఎవరికి చెప్పకూడదని భయభ్రాంతులకు గురిచేసి గుట్టు చప్పుడు కాకుండా తన అరాచకాన్ని దీర్ఘకాలికంగా కొనసాగించాడని ఆరోపించారు. జిల్లా మండల విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులు, మహిళలకు విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో రక్షణ కరువై లైంగిక వేధింపులు, అత్యాచారాలు,హత్యలు ప్రతినిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గుండాలలోని బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్,బత్తిని బిక్షం, స్థానికులు లక్ష్మి ,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయమూర్తిని ఆహ్వానించిన బార్ అసోసియేషన్.

లక్శెట్టిపేట్ ఏప్రిల్ 10 : (వుదయం విలేఖరి ):పట్టణంలోని స్థానిక న్యాయస్థానం ప్రజా న్యాయసేవలో వంద ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహించే క్రమంలో భాగంగా లక్శెట్టిపేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా లక్శెట్టిపేట్ కోర్టు స్థాపించి నేడు వంద ఏండ్లు పూర్తి అవుతున్న దృష్ట్యా త్వరలో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్ తెలిపారు. అదే విధంగా కోర్టు లో నెలకొన్న కొన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రధాన న్యాయమూర్తికి విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలకు తమ వంతు



సహకారం అందించాలని జిల్లా న్యాయమూర్తిని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, న్యాయవాదులు రాజేశ్వర్ రావు, కోమిరెడ్డి సత్తన్న, నాయిని సత్య గౌడ్, వేల్పుల సత్యం,ప్రకాశం, రవి రాజ్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శరీర దానానికి ముందుకు వచ్చిన బచ్చమ్మ

- మెడికల్ కళాశాలకు మరణానంతరం శరీరదానంలి
- దానానికి అంగీకార పత్రం అందజేత



మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 10, వుదయం ప్రతినిధి: మరణానంతరం తన శరీరం సమాజానికి ఉపయోగపడాలని ముందుకు వచ్చి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది ఆమె.., లిమహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన పెండెం బచ్చమ్మలి మరణానంతరం తన పార్థివదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ముందుకు వచ్చింది.. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఉపయోగపడేందుకు తన మృతదేహం ఉపయోగపడుతుందని తెలుసుకున్న బచ్చమ్మ అంగీకార పత్రాన్ని లితెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్ రెడ్డిలి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మరణానంతరం నేత్రాలు, శరీరం , బ్రెయిన్ డెత్ అయిన వారి నుంచి అవయవాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో అవగాహన పెంచుకుని ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించాలని కోరారు. లిబచ్చమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని,లి అందుకు సహకరించిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో లిటీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్ర నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగి బాదె వెంకన్న,లి దాత కుటుంబ సభ్యులు గుంటి శశిరేఖ, సురేష్, శ్రీహరి, గజ్జెల కళ్యాణ్, చెల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో మజ్జిగ పంపిణీ



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 10( వుదయం ప్రతినిధి):మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. కోయిలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంఘ బాల నారాయణ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వి లక్ష్మి సుధా, జూనియర్ కోర్టు అసిస్టెంట్ పిపి సురేష్, రఘువీర్ యాదవ్, కమలాదేవి, స్వప్న లతోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



వెల్దండ ఏప్రిల్ 10 (వుదయం ప్రతినిధి): వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ , మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్ , జంగయ్య యాదవ్, అలీ , నిర్వాహకులు రవీందర్ రావు , శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ , వెంకటయ్య, బషీర్, నజీర్ , షఫీ, సద్దాం , దస్తగిరి, రాజు , రామస్వామి , శివరాణి , లక్షమమ్మ , వెంకటయ్య , మల్లేష్ , జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



కాసిపేట ఏప్రిల్ 10 (వుదయం విలేకరి): మండలంలోని మల్కేపల్లి (తోటి గుడా) గ్రామం లో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన కుడిమేత రాంచందర్ కు చెందిన పెంకుటీల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. అకస్మాత్తుగా ఇంట్లో నుంచి మంటలు ఎగసి పడ్డాయి బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అందాజా మధ్యాహ్నం 2.30 గంటలకు ఘటన జరిగిందని తెలిపారు ఇంట్లో ఉన్న భూమికి సంబందించిన పట్ట పాసు బుక్కులు, స్టడీ సర్టిఫికెట్స్ ఇతర సర్టిఫికెట్స్ తో పాటు సన్ డైరెక్ట్ కనెక్షన్ మొబైల్ ఫోన్స్, వంట సామాను బియ్యం పప్పులు 25000 నగదు మంటలో కాలి పోగా సుమారు 1,40,000 ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేశారు . ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో ఇంట్లో వస్తువులు మొత్తం కాలిపోయి బాధితులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణ నష్టం జరగలేదు. ఈ ఘటన పై ఎవరి పైన అనుమానం లేదు అని కరెంటు తీగను ఎలుకలు కొట్టడం వల్ల షార్ట్ సర్క్యూట్ అయి ఉండవచ్చు అని బాధితుడు కుడిమేత రాంచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# ఇఫ్తార్ లో ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ అనిత నాగోజి ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం సోదరులకు మజీద్ లో పండ్ల పంపిణీ

ఊరుకొండ న్యూస్ ఏప్రిల్ 10 వుదయం ప్రతినిధి: ఉరుకొండ పేట మాజీ సర్పంచ్ అనిత నాగోది మజీద్ కమిటీ సభ్యులను శాలువలతో సన్మానించడం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా
ఊరుకొండ మండలం ఉరుకొండ పేటలోని మసీద్ లో ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మజీద్ కమిటీ సభ్యులకు సాల్వతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కొండపేట మాజీ సర్పంచ్ అనిత నాగోజి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో తమ వంతు సహాయంగా ఇఫ్తార్ లో పండ్లు పంపిణీ చేయడం జరిగిందని హిందూ ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని 30 రోజుల పాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ లో పండ్లతో ఉపవాస దీక్ష విరమించుకుంటారని. ఈ పండుగలు ఎంతో పవిత్రంగా ఉంటారని ఈ పండుగ హిందూ ముస్లిం సోదరుల మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని త్వరలో రాబోయే రంజాన్ పండగనాడు ముస్లిం సోదరులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అడ్వాన్స్





గా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ఊరుకొండ పేట ముస్లిం యువకులు మత. మజీద్ కమిటీ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



# అదే స్టైల్.. అదే మ్యానరిజం..

## ట్రెండింగ్‌లో మెగాస్టార్ చిరంజీవి స్టిల్స్

టాలీవుడ్ నుంచి హీరోగా కెరీర్ మొదలుపెట్టి ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ స్టార్ హీరోగా మారిన సెల్ఫ్‌మేడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు మెగాస్టార్ చిరంజీవి తన మెస్మరైజింగ్ లుక్, యాక్టింగ్, డ్యాన్స్, కామిక్ స్టైల్‌తో మూవీ లవర్స్, అభిమానులను అలరిస్తూ నాలుగు దశాబ్దాలుగా వినోదాన్ని అందిస్తున్నాడు. చిరంజీవి ఆరు పదుల వయస్సు దాటినా ఆ ఛాయలేమి కనిపించుకుండా అదే స్టైల్, మ్యానరిజంతో అభిమానులను ఫిదా చేస్తున్నాడు. చిరు ప్రస్తుతం బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర ఽ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాలో చిరు ఏ లుక్‌లో కనిపించబోతున్నాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు నెటిజన్లు, ఫ్యాన్స్. తాజాగా విశ్వంభరలో చిరు లుక్‌కు సంబంధించి నెట్టింట కొన్ని ఫొటోలు చక్కర్లు కొడుతూ వారిలో సూపర్ జోష్ నింపుతున్నాయి. నటుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ విశ్వంభర సెట్స్‌లో చిరంజీవిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ విజువల్స్‌లో చిరు బ్లాక్ గూగుల్స్ పెట్టుకొని సూపర్ స్టైలిష్‌గా.. అదే స్టైల్ అదే మ్యానరిజంతో కనిపిస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. కుర్ర హీరోలకు గట్టిపోటీనిచ్చేలా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. విశ్వంభరలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన విశ్వంభర కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఇక టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.



# లవ్ గురు ప్రేమించడం నేర్పిస్తుంది

విజయ్ ఆంటోని, మృణాళినీ రవి హీరో హీరోయిన్లుగా వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'లవ్ గురు'. మీరా విజయ్ ఆంటోని సమర్పణలో విజయ్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రాన్ని తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఈ 11న రిలీజ్ చేస్తోంది. ఈ సందర్భంగా విజయ్ ఆంటోని మాట్లాడుతూ– "ఈ కథలో తనంటే ఇష్టం లేని అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు ఓ అబ్బాయి. పెళ్లి తర్వాత తనను అర్థం చేసుకుంటుందని భావిస్తాడు. కానీ పెళ్లి తర్వాత కూడా ఆ అబ్బాయిపై ఆ అమ్మాయికి ఇష్టం ఏర్పడదు. అప్పుడు ఆ అబ్బాయి ఏం చేస్తాడు? ఆ అమ్మాయి ప్రేమను ఎలా గెలుచుకోవాలనుకుంటాడు? అన్నదే ఈ చిత్రకథ. ఈ సినిమాలో ఓ ఎమోషనల్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కూడా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు ప్రేమించడం ఎలాగో నేర్పిస్తుంది. 'లవ్ గురు' సినిమా కోసం మైత్రీతో అసోసియేట్ కావడం సంతోషంగా ఉంది. ఇక మా ప్రొడక్షన్‌లో మూడు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. నా దర్శకత్వంలోనే 'బిచ్చగాడు 3' ఉంటుంది. 2026 సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నాం" అని చెప్పుకొచ్చారు.



# తగ్గేదేలే అంటోన్న శర్వానంద్

టాలీవుడ్ యు హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే శ్రీరామ్ ఆదిత్య డైరెక్షన్‌లో మనమే చిత్రంలో నటిస్తున్నాడు. శర్వా35గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. శర్వానంద్ మరోవైపు శర్వా36,శర్వా37 సినిమాలకు కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. మూడు ప్రాజెక్టులు సెట్స్‌పై ఉండగానే శర్వానంద్ కొత్త సినిమాకు సంబంధించిన మరో వార్త నెట్టింట టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. The Ghazi Attack ఫేం సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో శర్వానంద్ కొత్త సినిమా ఉండబోతుందని ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. సంకల్ప్ రెడ్డి డైరెక్ట్ చేసిన IB 71 బాక్సాఫీస్ వద్ద ఫెయిల్యూర్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో సంకల్ప్ రెడ్డితో శర్వానంద్ సినిమా చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రేజీ ప్రాజెక్టు గురించి రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందట. మరి ఈ ఇద్దరి కాంబోలో ఎలాంటి సినిమా ఉండబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఇక అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న శర్వా36లో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది..అంటూ శర్వా36 అప్‌డేట్ ఇచ్చి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతున్నారు. మరోవైపు శర్వా37 చిత్రాన్ని సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు డైరెక్ట్ చేస్తున్నాడు. ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి. అద్భుతమైన ఫన్ రైడ్.. అంటూ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ షేర్ చేసిన లుక్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది.

# వనవాసం పూర్తి చేసుకుని తిరిగి వచ్చా



దక్షిణాదిలో స్టార్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. గతేడాది దసరా మూవీతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కెరీర్ ప్రారంభంలోనే జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్న కీర్తి తన శక్తికి మించిన పాత్రల్లోనూ నటించి మెప్పించింది.మహానటిగా అభిమానుల గుండెల్లో తన పేరును లిఖించుకుంది. తెలుగు, తమిళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటిస్తూ తాజాగా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ చేతి నిండా చిత్రాలతో బిజీగా ఉన్నారు.అంతే కాకుండా ఇప్పుడు ఓటీటీ ప్రపంచంలోకి కూడా అడుగుపెట్టారు. తాజాగా అక్కా అనే వెబ్ సిరీస్‌లో నటి రాధిక ఆప్టేతో కలిసి నటించారు. ధనరాజ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ షూటింగ్ కోసం కేరళలో మకాం పెట్టిన కీర్తి సురేష్ తాజాగా తన ఇన్‌స్టాగామ్‌లో పంచుకున్నారు. దాదాపు 40 రోజులు వనవాసం పూర్తి చేసి ఇప్పుడే సోషల్ మీడియాలోకి తిరిగివచ్చానని రాసుకొచ్చారు. అక్కా వెబ్ సిరీస్‌లో నటించడం చాలా సంతోషంగా ఉన్నారు. ఈ షెడ్యూల్‌ని ముగించుకుని ఇంటికి తిరిగిరావడం సరి కొత్త అనుభూతిగా ఉందని పేర్కొన్నారు. ఇకపై ఇతర మూవీ షూటింగ్‌లకు హాజరవుతానని తెలిపారు. కాగా.. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తమిళంలో రఘు తాత, రివాల్వర్ రీటా, కన్నివెడీ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు ఉమెన్ సెంట్రిక్ కథా చిత్రాలు కావడం విశేషం.

# ఆ హీరోతో నటించడానికి.. ఏదైనా వదులుకుంటా



సౌత్ ఇండస్ట్రీలో సీనియర్ హీరోయిన్గా గుర్తింపును సంపాదించుకున్న ప్రియమణి గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. టాలీవుడ్ లో ఇప్పటికే స్టార్ హీరోయిన్ గా హవా నడిపించిన ప్రియమణి..దాదాపు దశాబ్ద కాలం పాటు అగ్రతారగా కొనసాగింది. అయితే ఇండస్ట్రీలో ఉన్న సీనియర్ హీరోల నుంచి యంగ్ హీరోల వరకు అందరి సరసన జోడి కట్టి ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. కేవలం తెలుగులో మాత్రమే కాదు తమిళ కన్నడ భాషలో కూడా నటించి అక్కడ అభిమానులను సంపాదించుకుంది. ఇక తర్వాత కాలంలో పెళ్లి చేసుకుని సినిమాలకు దూరంగా ఉంది. అయితే ఎన్నో రోజుల తర్వాత ఈటీవీలో ప్రసారమైన ఢీ అనే డాన్స్ షోలో ప్రత్యక్షమైన ప్రియమణి మరోసారి దర్శక నిర్మాతలు చూపును ఆకట్టుకుంది. దీంతో ఇక వరుసగా అవకాశాలు రావడం మొదలయ్యాయి. ఇక ప్రస్తుతం ఒకవైపు సినిమాలు చేస్తూనే ఇంకోవైపు అటు వెబ్ సిరీస్ లు కూడా చేస్తూ బిజీ బిజీగా గడుపుతుంది ప్రియమణి. ఇక ఎన్నో చాలెంజింగ్ రోల్స్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ప్రియమణి నటించిన మైదాన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ. ఇటీవలే ప్రమోషన్స్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియమణి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. బాలీవుడ్ బాద్షా షారుక్ ఖాన్ తో నటించేందుకు ఏదైనా వదులుకోవడానికి తన సిద్ధంగా ఉన్నాను అంటూ ప్రియమని చెప్పుకొచ్చింది.

# ఈడీ చేతుల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు

-మొదటి పేజి తరువాయి

నిందితులే ఒప్పుకున్న విషయాన్ని ఆయన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను ఇప్పటివరకు విచారించలేదని, ఈడీ కేసు నమోదు చేసి విచారిస్తే అసలు నిందితులు బయటికి వస్తారని ఫిర్యాదులో తెలిపారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసిన కేసులో పోలీసులు ఇప్పటికే ముమ్మర దర్యాప్తు జరుపుతున్నారు. అప్పట్లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో కీలక పాత్ర వహించిన పలువురు పోలీసు ఉన్నతాధికారులను ఈ కేసులో ఇప్పటికే అరెస్టు చేసి విచారిస్తున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసు: రాధాకిషన్‌రావు రిమాండ్ పొడిగింపు**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రోజుకో ట్విస్ట్ చోటుచేసుకుంటోంది. తాజాగా ఈ కేసు వ్యవహారంలో



టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. ఈ క్రమంలో ఏప్రిల్ 12 వరకు రిమాండ్ విధించిన అనంతరం ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్‌రావుకు సంబంధించి వారం రోజుల కస్టడీ నేటితో ముగియడంతో పోలీసులు ఆయన్ను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఇక, విచారణ సందర్భంగా తనను జైలులో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని రాధాకిషన్‌రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జైలు సూపరింటెండెంట్‌ను సైతం కలవనీయడం లేదని తెలిపారు. దీంతో, పోలీసులను న్యాయమూర్తి పిలిపించి ప్రశ్నించారు. లైబ్రరీలోకి అనుమతించడంతో పాటు సూపరింటెండెంట్‌ను కలిసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, న్యాయస్థానం ఈ నెల 12 వరకు రిమాండ్‌ను పొడిగిస్తున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ కేసుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫుల్ ఫోకస్ పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కోసం స్పెషల్ పీపీను ప్రభుత్వం నియమించనుంది. పోలీసులు నెల రోజులుగా ఫోన్ టాపింగ్ కేసు విచారిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు అధికారులను అరెస్టు చేశారు. మాజీ డీసీపీ రాధా కిషన్ రావు, మాజీ అడిషనల్ ఎస్పీలు భుజంగరావు తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావులు అరెస్టు అయిన విషయం తెలిసిందే. హై ప్రొఫైల్ కేసు కావడంతో ప్రత్యేక పీపీని నియమించాలని నిర్ణయించినట్లు సమాచారం.

# కవిత పిటిషన్‌కు రిప్లై అవసరం లేదు

-మొదటి పేజి తరువాయి

ఈనెల 26కు వాయిదా వేసింది కోర్టు.

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో కోర్టు కవితను తీహార్ జైల్లోనే విచారించేందుకు సీబీఐకు ఏప్రిల్ 5వ తేదీన ప్రత్యేక న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అయితే.. తన వాదన వినకుండానే సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని ఆమె సవాల్ చేశారు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని కవిత తరఫు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరడంతో.. గడువు ఇస్తూ పిటిషన్‌పై విచారణ ఇవాళ్టికి వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. లిక్కర్ కేసులో మార్చి 15వ తేదీన అరెస్టైన కవిత.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న ఒక వ్యక్తిని ప్రశ్నించాలంటే కోర్టు అనుమతి అవసరం. అలా తీహార్ జైల్లో ఉన్న కవితను కోర్టు అనుమతితో సీబీఐ బృందం ప్రశ్నించాలనుకుంది. ఇప్పటికే.. శనివారం తీహార్ జైలుకు వెళ్లిన దర్యాప్తు సంస్థ అధికారులు కవితను ప్రశ్నించారు.

**కవిత రాసిన బహిరంగ లేఖ పూర్తి పాఠం**

'నా తరఫున మాట్లాడేందుకు విలువైన కోర్టు సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఈ కేసులో చెబుతున్న అంశాల్లో నా ప్రమేయం లేదు, ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలను నేను పొందలేదు. ఇందులో నేను కేవలం బాధితురాలిని మాత్రమే. రెండున్నరేళ్లుగా ఈ కేసులో ఈడీ, సీబీఐ విచారణ జరుగుతున్న విషయాన్ని యావత్తు దేశం గమనిస్తోంది, పైగా ఈ కేసు సాంతం.. మీడియా ట్రయల్‌గా మారిపోయింది. నేను రాజకీయాల్లో ఉండడం వల్ల నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. అదే కారణంగా ఈ కేసులో బాధితురాలిని అయ్యాను. ఇది నా వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర. ఒక మహిళగా నాకు కొన్ని విషయాల్లో ప్రైవసీ ఉంది. అయినా దర్యాప్తు సంస్థలిచ్చిన లీకులతో నా మొబైల్ ఫోన్



నంబరును మీడియాలో ప్రదర్శించారు. ఇది నాకున్న గోప్యత హక్కును దెబ్బతీసింది. నేను దర్యాప్తుకు సహకరిస్తూనే ఉన్నాను. నాలుగుసార్లు విచారణకు హాజరయ్యాను. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. నా బ్యాంకు ఖాతాలు, అక్కౌంట్లు, వ్యాపార వివరాలు అందించాను. అయినా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. నా మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశానని ఆరోపిస్తున్నారు. వాటిని దర్యాప్తు సంస్థలకే ఇచ్చాను. ఈ కేసులో రెండున్నరేళ్లుగా ఈడీ, సీబీఐ అనేక సోదాలు జరిపాయి. అనేకమందిని వేధించాయి. ఒత్తిడికి గురి చేశాయి, బెదిరించాయి, అరెస్టు చేశాయి. తమకు అనుకూలంగా కొంతమంది నుంచి వాంగ్మూలాలను సేకరించాయి. ఈ కేసు పూర్తిగా వారు తయారు చేయించుకున్న సాక్ష్యాల మీదనే నడుస్తోంది. ఈ కేసులో దర్యాప్తు సంస్థలు ఆరరోపిస్తున్న డబ్బు జాడ ఎక్కడా లేదు. డబ్బే లేనప్పుడు, అవినీతికి ఆధారాలు లేనప్పుడు కేసును ఎందుకు పక్కకు పడేయవద్దని జస్టిస్ సంజయ్ ఖన్నా కూడా వ్యాఖ్యానించారు. నేను సాక్ష్యాలను తారుమారు చేస్తున్నానని ఈడీ ఆరోపిస్తోంది. వాళ్ల ఆరోపణే నిజమని భావిస్తే.. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నన్ను ఎందుకు అరెస్టు చేయలేదు ?

రెండున్నరేళ్ల విఫల విచారణ తర్వాత ఆధారాలు లేకుండా, కేవలం వాంగ్మూలాల ఆధారంగా, లోక్‌సభ ఎన్నికల ముందు మార్చి 15న ఈడీ నన్ను అరెస్టు చేసింది. అది కూడా అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టులో చెప్పిన తర్వాత ఈడీ అరెస్టు చేసింది. మన దేశంలో 95 శాతం ఈడీ, సీబీఐ కేసులు ప్రతిపక్షాల నేతల మీదనే ఉన్నాయి. నిందితులు ఎవరైనా బీజేపీలో చేరగానే దర్యాప్తు నిలిచిపోతోంది. పార్లమెంటు సాక్షిగా బీజేపీ నాయకులు.. 'నోరు మూసుకొని ఉండండి.. లేదంటే ఈడీని పంపిస్తాం' అని ప్రతిపక్షాలను బహిరంగంగా హెచ్చరిస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షాలు న్యాయం కోసం కోర్టుల వైపు నమ్మకంతో ఎదురు చూస్తున్నాయి. నేను ఇప్పటివరకు దర్యాప్తుకు పూర్తి స్థాయిలో సహకరించాను. ఇక మీదట కూడా సహకరిస్తా. నాకు కోర్టు బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నా కొడుకు మైనర్, బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. తల్లిగా కొడుకు బాధ్యత ఎంత ముఖ్యమైనదో చదువుకున్న అమ్మగా నాకు తెలుసు. ఇది నా కొడుకుకు జీవితంలో అత్యంత కీలకమైన సమయం. నేను దగ్గర లేకపోవడం నా కొడుకుపై కచ్చితంగా ప్రభావం చూపుతుందని భయపడుతున్నాను. ఇప్పటికైనా నా వినతిని పరిశీలించి నాకు బెయిల్ ఇస్తారని కోరుకుంటున్నాను'.

# దూకుడు పెంచిన బీజేపీ..

-మొదటి పేజి తరువాయి

ఈవినింగ్ వాక్‌లు, బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**సికింద్రాబాద్‌లో అభివృద్ధిని వివరిస్తూ..**


సికింద్రాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని అని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఓటర్లను కలుసుకుని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. రెండోసారి పోటీ చేస్తుండడంతో ఆయనకు ఈ నియోజకవర్గంపై పట్టు ఉంది. దీనికి తోడు తన అసెంబ్లీ నియోజకవర్గమైన అంబర్‌పేట కూడా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కలుస్తుండడంతో ఆయనకు ఉన్న పరిచయాలను వినియోగించుకుంటున్నారు.

**మల్కాజిగిరిలో ఈటల జోరు..**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో టికెట్ కేటాయించినప్పటీ నుంచి అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, స్థానిక సంఘాలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట ఎక్కువగా కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. మరోవైపు ప్రచారం నిర్వహిస్తూనే ఇఫ్తార్ విందుల్లో సైతం పాల్గొంటూ ఓటర్లను ఆకర్శిస్తున్నారు. ఈసారి ఎంపీగా గెలువాలనే లక్ష్యంతో ఈటల రాజేందర్ ఆయన కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు.

**హైదరాబాద్‌లో హల్‌చల్..**

మొదటి జాబితాలోనే బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన మాధవీ లత హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తన ప్రచార జోరును పెంచారు. అప్పటికే ఆమె గత కొంతకాలంగా లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలో పలు సేవా, ఆరోగ్య, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ నియోజకవర్గంలో పట్టు సాధించింది. ఈ నేపథ్యంలో ఆమెను బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసి ప్రకటించారు. ఇక అప్పటినుంచి చాంద్రాయణగుట్ట,



యాకుత్‌పురా, చార్మినార్, గోషామహల్ కార్వాన్, మలక్‌పేట నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తున్నారు. మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులను ఆమె కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మజ్లిస్ హయాంలో అభివృద్ధి లేదని, పేద ముస్లింలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆమె ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పాతబస్తీలో జరిగే ఇఫ్తార్ కార్యక్రమాల్లో కూడా పాల్గొంటున్నారు. గతంలో కంటే ఈ సారి హైదరాబాద్‌లో బీజేపీ, మజ్లిస్ మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

**డీలా పడ్డ గులాబీ**

ఇక పదేళ్లపాటు ఓ వెలుగు వెలిగిన గులాబీ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం, పార్టీ దళపతి కాలు విరగడం, ఎమ్మెల్సీ కవిత అరెస్టు, ఫోన్‌ట్యాపింగ్‌లు రేపుతున్న దుమారం తదితరమైనవి ఆ పార్టీని కోలుకోలేకుండా చేస్తున్నాయి. ప్రతిపక్షాల చర్యల్ని కేటీఆర్ ఎంతగా తిప్పికొడుతున్నా, అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరిస్తున్నా పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం తగ్గలేదు. పార్టీ అభ్యర్థులను ఎంతో ముందస్తుగా ప్రకటించిన చరిత్ర ఉన్న ఆ పార్టీ ప్రస్తుతం అభ్యర్థుల కోసం వెతుక్కునే దుస్థితి ఎదురైంది. పిలిచి టిక్కెట్టిస్తామన్నా ముందుకొచ్చేవారు లేకుండా పోయారు. పైసలు.. ప్రచారం అన్నీ చూసుకుంటామన్నా పోటీచేసేందుకు గతంలో మాదిరి పోటీ లేదని పార్టీ నేతలే అంటున్నారు. సికింద్రాబాద్‌లో పోటీ చేసేందుకు తలసాని శ్రీనివాస్‌యాదవ్ ససేమిరా అనడంతో పద్మారావును కూర్చోబెట్టి ఒప్పించాల్సి వచ్చింది. చేవెళ్లలో రంజిత్ రెడ్డి బీఆర్ఎస్‌కు చేయిచ్చి కాంగ్రెస్ పంచన చేరారు. దాంతో అక్కడ కాసాని జ్ఞానేశ్వర్‌ను దింపారు. మల్కాజిగిరిలోనూ ఉన్నవారిలో రాగిడి లక్ష్మారెడ్డికి ఇచ్చారు. అక్కడ పోటీ చేసేందుకు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖరరెడ్డి వెనుకడుగు వేశారు. హైదరాబాద్‌పై ఎలాగూ ఆశల్లేవు కనుక ఎవరైనా ఒకటే కావడంతో గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు టిక్కెట్టిచ్చారు. మరోవైపు ఎవరు ఎప్పుడు పార్టీకి గుడ్‌బై చెబుతారో తెలియక, పార్టీ నేతలు గట్టు దాటకుండా చేసేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. ఎలాగోలా అభ్యర్థుల్ని ప్రకటించినా ప్రచారంలో జోష్ లేదు. ఎవరూ పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేరు. కేవలం అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్టీ క్యాడర్‌తో సమావేశాలు తప్ప ప్రజల ముందుకెళ్లింది లేదు. ఇక మిగిలిన సమయంలోనైనా పుంజుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

**'ఆకర్ష్ పై' కాంగ్రెస్ దృష్టి!**

ఇక రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి..విజయోత్సాహంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం కంటే ఎక్కువగా ఇతర పార్టీల నేతలు/అభ్యర్థులను తమవైపు ఆకర్శించడమే పనిగా పెట్టుకుంది. వారిని తమవైపు గుంజితే చాలు.. తమ బలం పెరిగిందని ప్రజలు ఓట్లేస్తారని భావిస్తున్నట్లున్నారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లను చేర్చుకుంటూ ముందుకు సాగుతోంది. మూడు సీట్లు పక్కా కొట్టాల్సిందేనని పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెబుతున్నప్పటికీ ఇంకా ప్రజల మధ్యకు వెళ్లలేదు. సికింద్రాబాద్‌లో దింపిన దానం నాగేందర్‌ను, మల్కాజిగిరిలో నిలబెట్టిన సునీతా మహేందర్‌రెడ్డిని, చేవెళ్లలో రంజిత్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి లాగడం తెలిసిందే. సికింద్రాబాద్ టిక్కెట్‌ను ప్రకటించినప్పటికీ దానం నాగేందర్ విముఖంగా ఉన్నట్లు చెబుతున్నారు. మరోవైపు పార్టీ మారితే చర్యలుండాల్సిందన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు ఇరకాటంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల గెలుపే ఈ ఎన్నికలకూ అక్కరకొస్తుందని, పార్టీలోకి ఎక్కువ మందిని రప్పించడంపై దృష్టి సారించిన పార్టీ.. ప్రజల మధ్యకు వెళ్లడం ఇంకా ప్రారంభించలేదు. చేరికలు, సభలతోనే ఇప్పటివరకు సరిపోయింది. మున్ముందు వైఖరి ఎలా ఉంటుందో చూడాల్సిందే.

## రాముడితో మనకు పంచాయితీ లేదు..



-మొదటి పేజి తరువాయి

విమర్శించారు. ఘట్కేసర్‌లో బుధవారం మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు.

**రేవంత్ బీజేపీలో చేరడం పక్కా**

ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రేవంత్ మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని. మీ పక్కనే ఉన్నాయన్నారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్నింటిని కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం ఖచ్చితంగా బీజేపీలో చేరుతాడని జోస్యం చెప్పారు.

**భద్రాచలానికి బీజేపీ ఒక్క రూపాయైనా ఇచ్చిందా?**

పదేళ్లు దేశాన్ని నడిపిన ప్రధాని మోదీ తెలంగాణకు రూపాయి ఇచ్చింది లేదని విమర్శించారు. సీఎం గుంపు మెస్త్రి అయితే ప్రధాని తాపీ మేస్త్రి అని ఎద్దేవా చేశారు. ఇద్దరు కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. బీజేపీకి రాష్ట్రంపై ప్రేమ ఉంటే.. భద్రాచలం ఆలయానికి ఒక్కరూపాయి అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. అయోధ్యలో ఉన్నది రాముడే, భద్రాచలంలో ఉన్నది కూడా రాముడేనని అన్నారు.

**రాముడితో పంచాయితీ లేదు.. బీజేపీతోనే..**

'శ్రీరాముడు అందరివాడు.. ఆ రాముడితో మనకు పంచాయితీ లేదు.. పంచాయితీ అంతా బీజేపీతోనే. ఈ పదేళ్లలో ఏం చేశారని బీజేపీ వాళ్లను ప్రశ్నిస్తే జైశ్రీరాం అంటారు. రాముడు బీజేపీ పార్టీ మనిషి కాదు.. ఆయన అందరి మనిషి. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని తరిమేయాలన్నారు కేటీఆర్. యాదాద్రిని రాజకీయంగా వాడుకోలేదు. దేవుడు దేవుడే.. ధర్మం ధర్మమే.. రాజకీయం రాజకీయమే. ఎవరు మన కోసం పని చేస్తున్నారో.. ఎవరు దేవుళ్లను అడ్డం పెట్టుకుని బతుకుతున్నారో ప్రజలకు వివరించాలి. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, మతోన్మాదానికి కారణమైన బీజేపీని పాతరేయాలి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నోటితో తియ్యగా మాట్లాడి నొసటితో వెక్కిరిస్తున్న రేవంత్: హరీష్ రావు వ్యాఖ్యలు



**సంగారెడ్డి:** తెలంగాణలో కాంగ్రెస్ 100 రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ అభయ హస్తం అక్కరకు రాని హస్తంలాగా తయ్యారైందని ఎద్దేవా చేశారు. కాగా, హరీష్ రావు బుధవారం సంగారెడ్డిలో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భండా ఆయన మాట్లాడుతూ..'ఇటీవల కేసీఆర్ ఎండిపోయిన పంటలను పరిశీలించారు. కేసీఆర్ సిరిసిల్లలో వడ్ల బోనస్ గురించి మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి చెత్త పదజాలంతో ఏవోవో వ్యాఖ్యలు చేశారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక చెడ్డీ గ్యాంగ్ లీడర్‌వా అని ప్రశ్నించారు. ఎలక్షన్స్ ముందు నోటితో తియ్యగా మాట్లాడిన రేవంత్ ఇప్పుడు నొసటితో వెక్కిరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పాల పొంగులాగా ఉంది. రాష్ట్రంలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగిందో అంతే వేగంతో గ్రాఫ్ పడిపోయింది. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఏ ముఖం పెట్టుకుని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓట్లు అడుగుతారు. కాంగ్రెస్ అభయహస్తం అక్కరకురాని హస్తం లాగా తయారయ్యింది. 2004 నుంచి 2019 వరకు మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురుతూనే ఉంది. ఈసారి కూడా మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది' అని వ్యాఖ్యలు చేశారు.

## బీజేపీతోనే పోటీ



-మొదటి పేజి తరువాయి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని రాజగోపాల్ రెడ్డి నివాసంలో భువనగిరి లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... రంజాన్ తర్వాత తాము ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. భువనగిరి లోక్ సభ నియోజకవర్గంలో అసలు బీఆర్ఎస్ లేనే లేదన్నారు. తమకు ఇక్కడ బీజేపీతోనే పోటీ అని పేర్కొన్నారు. 21న పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. మే మొదటివారంలో పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారని తెలిపారు. ఓవర్ కాన్ఫిడెన్స్‌గా వెళ్లకుండా కలిసికట్టుగా పని చేసి భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.